## కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో నిర్వహించాలి



16లో...


# కరీంనగర్ వార్త

ఆదివారం 22, జనవరి 2023 | 16 పేజీలు


# సాగు ప్రశ్నార్థకం





2 లో..

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** రోళ్లవాగు ఆయకట్ట చివరి గ్రామాలకు నీరందడం లేదు. ప్రభుత్వం రూ.60 కోట్లతో ఆధునీకరణ పనులను ఆరేళ్ల కిందట ప్రారంభించినప్పటికీ పనులు నత్త నడక సాగగా, వ్యయం రెట్టింపు చేరిన పనులు పూర్తి చేయలేకపోయారు. గత వేసవిలో ఆధునీకరణ పనులను పూర్తిచేసి జూన్ నెలలో ఆయకట్టు చెందిన రైతులకు నీరందిస్తామని చెప్పినప్పటికీ అధిక వర్షాలు, కరోనా పరిస్థితుల వల్ల పనుల్లో జాప్యం జరిగింది. గతంలో పాత పద్ధతిలో ఆయకట్టు కింది రైతులుకు నీరందించేందుకు వీలుండగా అధిక వర్షాలతో కట్ట తెగిపోవడంతో నీరందించకుండా పోయింది. ప్రస్తుతం నీరు అందించేందుకు వీలుండగా అధిక వర్షాలతో కట్ట తెగిపోవడంతో రైతుకు నీటి విడుదల సాధ్యం కావడం లేదు. అధికారులు మొదట జనవరి మొదటి వారంలో నీరు అందిస్తామని ప్రకటించినప్పటికీ పనులలో ఆలస్యం కావడంతో గడువు పెంచుతూ పోతున్నారు. ఇప్పటికే సమయం దాటుతుండటంతో రైతులు అందోళన చెందుతున్నారు.

- కొనసాగుతున్న రోళ్లవాగు ఆధునీకరణ
- యాసంగి పంటకాలం గడుస్తుందని రైతుల ఆవేదన
- అరగుండాల మరమ్మత్తులు ఎక్కడా..?
- టెండర్ల ప్రక్రియ ఎప్పుడు ముగుస్తుంది..?



2 లో..

# బోసిపోతున్న పసినవ్వులు..!

- పెరిగిన సోషల్ మీడియా వినియోగం
- పిల్లలపై తీవ్ర ప్రభావం
- కొత్తపుంతలు తొక్కుతున్న టెక్నాలజీ

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** ఆధునిక యుగంలో టెక్నాలజి ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతుంది. అన్ని రంగాలలో టెక్నాలజిని ప్రవేశపెడుతుండడంతో అవగాహన పెంపొందించుకుని వినియోగించుకుంటున్నారు. టెక్నాలజి అభివృద్ది చెందడం ఫలితంగా ప్రయోజనాలు కలుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సాంకేతిక అభివృద్ది శరవేగంగా జరుగుతుంది. పనులు సులువుగా త్వరితగతిన ఆధునిక టెక్నాలజితో పూర్తి చేసుకుంటున్నారు. అవగాహన ఉన్న వారు అవసరమున్న మేరకు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్‌ల వాడకం, సోషల్ మీడియా వినియోగం, నేటి యువతరం, పిల్లలపై ఎంతగానో ప్రభావం చూపుతుంది. రోజు వారీ పనులు చేస్తూనే వీటి వినియోగంపై దృష్టిసారిస్తున్నారు.

## జోగాపూర్‌లో వ్యక్తి దారుణ హత్య

- భూ వివాదాలే కారణం !



2వ పేజీలో...

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గొల్లపెల్లి శంకర్‌గౌడ్(50) అలియాస్ మర్డర్ శంకర్ అనే వ్యక్తి శనివారం రాత్రి జోగాపూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో దారుణ హత్యకు గురయ్యాడు.

### ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన

## కలిగి ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.అర్జున్




16లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.అర్జున్ తెలిపారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలపై

## అధికారులతో జిఎం సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో శనివారం ఏరియా జిఎం ఎ.మనోహర్ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.



16వ పేజీలో...

# సాగు ప్రశ్నార్థకం

**మొదటి పేజీ తరువాయి...**

**అరగుండాల మరమ్మత్తులు ఎక్కడా..?**

మండలంలోని తాళ్ల ధర్మారం అరగుండాల ప్రాజెక్టు తెగిపోవడంతో వర్షాకాలం వర్షాల ఆధారంగా కొంత సాగు చేసుకున్నప్పటికీ ప్రస్తుతం బావులలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడంతో సాగు చేసుకోలేక బీల్లుగా మారుతున్న వ్యవసాయ భూములు దాదాపు ప్రాజెక్టు కింద 3 నుండి 5 వేల ఎకరాల వరకు ఏటా రెండు పంటలు సాగు చేసుకునే రైతులు,కనీసం 1000 ఎకరాలు కూడా సాగు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.1.40 కోట్లతో మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేశారు.టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించేందుకు ఆలస్యం అవుతుండడంతో రైతుల భూములు బీల్లుగా మారుతున్నాయి.

**టెండర్ల ప్రక్రియ ఎప్పుడు ముగుస్తుంది..?**

బీర్‌పూర్ మండలంలో గోదావరి వరదలకు కొట్టుకుపోయిన మంగేళ,కమునూర్,రేకులపల్లి,చిన్న కొలువై,రాయికల్ మండలంలోని బోర్నపల్లి,ఎత్తిపోతల పథకం పరిధిలో ఇందులో చిన్న కొల్వాయి,ఎత్తిపోతల పథకం పరిధిలో ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని ఆరేపల్లి కూడా ఉండడంతో ఇప్పటికే అక్కడ మరమ్మత్తులు ప్రారంభించారు. మంగేళ, కమ్మనూర్, రేకులపల్లి, బోర్నపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా 3660 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.273.96 లక్షలతో మరమ్మత్తులు చేపట్టేందుకు ఈఎన్‌సికి పంపించారు.నిధులు మంజూరు కోసం ఎదురు చూస్తుండగా ఈఎన్సీ నుండి టెంటర్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు.ప్రస్తుతం టెండర్ ప్రక్రియ చేసేందుకు కనీసం రెండు నెలలు సమయం పట్టే అవకాశం ఉంది. అప్పటివరకు యాసంగి పంట కాలం గడుస్తుందని రైతుల ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. బీర్‌పూర్ రోళ్లవాగు పాత కట్ట తెగిపోవడంతో నీరందక ఆయకట్ట కింది భూములు బీల్లుగా మారాయి.అధిక వర్షాలతో రోళ్ల వాగు పాత కట్ట తెగిపోవడంతో దాని కింద ఉన్న అరగుండాల ప్రాజెక్టు కూడా తెగిపోయింది. వీటికి తోడుగా గోదావరి ఉప్పొంగడంతో తీర ప్రాంతాలైన మంగేళ,కమ్మనూర్,రేకులపల్లి చిన్నకొలువై ఎత్తిపోతల పథకాలు కొట్టుకుపోయాయి.ఇప్పటికే వర్షాకాలం పంట రైతుల చేతికి రాకపోగా,యాసంగి పంటలైన సాగవుతాయని రైతులు ఎంతగానో ఎదురు చూశారు.ఇప్పటికీ కేవలం రోళ్లవాగు ప్రాజెక్టు పనులు కొనసాగుతుండగా రైతులకు సాగునీరు అందించే మాట ఊసే లేదు.ఫలితంగా బీర్‌పూర్ ధర్మపురి మండలాల పరిధిలో 6000 ఎకరాల సాగు ప్రశ్నగా మిగిలింది.అక్కడక్కడ బావుల ఆధారంగా వరి నారు పోసుకున్న రైతులకు సమయం దాటుతుండగా నాటు వేసుకునే పరిస్థితి లేకుండాపోయింది.ఉన్న బావులలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోతుండడంతో వరి నారుకు నీరు సరిపోవడం లేదంటూ రైతులు లబోదిబోమంటున్నారు.

# బోసి పోతున్న పసినవ్వులు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజకు సామాజిక మాధ్యమాల వాడకం పిల్లల్లో అధికమైంది. రోజులో ఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లతో బిజీబిజీగా గడుపుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. సెలవు వచ్చిందంటే మరింత ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌లో సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తున్న సంఘటనలు నిత్యం చూడవచ్చు. వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల వాడకంతో కలిగే లాభ నష్టాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జరుగుతున్న సంఘటనలను గమనిస్తే పిల్లల తల్లిదండ్రులకు స్పష్టమవుతున్నాయి. సెల్‌ఫోన్ సోషల్ మీడియాకు బానిసలైతే పిల్లల భవిష్యత్‌కు ఇబ్బంది కలగక తప్పదు. పలు సంస్థలు సర్వే నిర వ్తహించగా దేశవ్యాప్తంగా 40 శాతం మంది పిల్లలు ఆన్‌లైన్ గేమ్‌లకు, సామాజిక మాధ్యమాలకు బానిసలైనట్లు పేర్కొంటున్నాయి. ముమ్మందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. 2019లో కోవిడ్ వ్యాప్తి తీవ్రమవడంతో విద్యా సంస్థలు మూసివేశారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వాలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు కొనివ్వక తప్పలేదు. క్లాసులు వినలేక పోతున్నామని కొందరు పిల్లలు తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లు కొనిచ్చారు. దీంతో ఎక్కువ మంది పిల్లలు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడ్డారు. రోజు రోజుకు వినియోగించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఫోన్ ఎలా ఆపరేట్ చేయాలో పిల్లలు పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. స్మార్ట్ ఫోన్‌లో ఉన్న ఫీచర్స్ అన్నీ తల్లిదండ్రులకు తెలియదు. పిల్లలు మాత్రం ఫీచర్స్ అన్నీ ఎలా ఆపరేట్ చేయాలో పూర్తి అవగాహన పెంచుకున్నారు. తెలియని ఫీచర్స్ తల్లిదండ్రులకు తెలియజేయడం, నేర్పే స్థాయికి ఎదిగారు. సామాజిక మాధ్యమాల్లో ప్రపంచాన్ని చూడవచ్చని, తెలియని విషయాలు తెలుసుకోవచ్చనే అభిప్రాయానికి పిల్లలు వచ్చారు. సామాజిక మాధ్యమాలు అధిక వినియోగంతో పిల్లలు అనుకున్న లక్ష్యం సాధించేందుకు నష్టం కూడా వాటిల్లుతుందని తల్లిదండ్రులు గమనించారు. ఇంటికి బంధువులు, స్నేహితులు వచ్చినప్పటికీ మాట్లాడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఎవరి పని వారిదే అన్నట్లు పిల్లలు సామాజిక మాధ్యమాల వినియోగంలో మునిగి తేలేవారు. తలో వైపు కూర్చుని సెల్‌ఫోన్‌లు చూసుకోవడమే సరిపోయేది. ప్రస్తుతం కూడా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. సోషల్ మీడియాపై పెద్దలు, పిల్లలు ఆధారపడుతుండడంతో మానసిక, శారీరక మార్పులు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిద్ర సరిపోకపోవడం, తీవ్రమైన ఒత్తిడి, తరుచుగా చికాకు పడడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. చదువుపై కూడా శ్రద్ధ తగ్గే పరిస్థితులు నెలకొ ంటున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ గేమ్ లింకుల పేరిట ఆర్థికంగా నష్టపోతున్నారు. సోషల్ మీడియాలో పిల్లలు మంచిని గ్రహించాలే తప్ప నష్టపోయే అంశాలను పరిగణనలోకి తీసుకుంటే భవిష్యత్ దెబ్బతింటుంది. అవసరం మేరకు మాత్రమే సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు. పిల్లలు, పెద్దలు రోజుకు 100 నుండి 150 సార్లు సెల్‌ఫోన్‌లను పరిశీలించుకుంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఎక్కువ శాతం సమాచారం వాట్సప్ ద్వారానే పంపుతుండడంతో ఎక్కువ పర్యాయాలు సెల్‌ఫోన్‌లను చెక్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు నచ్చజెప్పుతున్నప్పటికీ వినడం లేదు. పిల్లలు సామాజిక మాధ్యమాలకు మరింత బానిసలు కాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్లుగా సామాజిక మాధ్యమాల వినియోగం మరింత ఎక్కువైంది. టెక్నాలజి అభివృద్ది చెందుతున్నా కొద్ది నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతీది తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

# జోగాపూర్‌లో వ్యక్తి దారుణ హత్య

**మొదటి పేజీ తరువాయి...**

శంకర్ తన చిన్న కూతురును తీసుకొని కూరగాయల మార్కెట్‌కు వెళ్లగా కాపు కాసిన వ్యక్తులు గొడ్డలితో శంకర్ తలపై దాడి చేయడంతో అక్కడికక్కడనే మృతిచెందాడు. హత్యకు గురైన శంకర్ గతంలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర మల్లేశం అనే వ్యక్తిని 30 సంవత్సరాల క్రితం హతమార్చిన కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. అలాగే ఇటీవల గ్రామంలో లింగవ్వ అనే మహిళ హత్యలో నిందితుడుగా ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. లింగవ్వ హత్యకు ప్రతీకగా ఈ హత్య జరిగినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. సంఘటన స్థలాన్ని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్ సందర్శించి హత్య జరిగిన తీరును పరిశీలించారు. జోగాపూర్‌లో ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన శ్రీనివాస్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన సిరికొండ శ్రీనివాస్ శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువాతో సత్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ లక్ష్మణ్, మహేష్, ప్రవీణ్, ఉదయ్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.



# 2021-22 సిఎమ్మార్ త్వరితగతిన చెల్లించాలి

**మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ మంద మకరంద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ ఆధ్వర్యంలో జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో ఖరిఫ్ 2021-22 సంబంధించి సిఎమ్మార్ గడువు తేది 2023 జనవరి 31 చివరి తేది ఉన్నందున సిఎమ్మార్ త్వరితగతిన చెల్లించుటకు ఆదేశించారు.ఇప్పటి వరకు జిల్లాలో వానాకాలం 2021-22 గాను 68% మాత్రమే చెల్లించినారు.మిగిలిన 32% అనగా 36.377 ఎమ్‌టి సిఎమ్మార్ బియ్యము ఎఫ్‌సిఐ/సిఎస్‌నకు చెల్లించవలసి ఉన్నది.కనుక సిఎమ్మార్ పూర్తి చేసిన బాయిల్డ్ మిల్లర్ల సహాయం తీసుకొని 2023 జనవరి31 లోగా పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి,జిల్లా మేనేజర్, పౌరసరఫరాల క్షేత్ర స్థాయి సిబ్బంది మిల్లర్లు పాల్గొన్నారు.

# జగిత్యాల ఖిల్లాను పరిశీలించిన చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లును మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పరిశీలించారు.శనివారం స్థానిక జగిత్యాల ఖిల్లా మైదానంలో జరగనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఖిల్లా మైదానాన్ని వేడుకల నిర్వహణ కోసం సిద్దం చేయడంపై చైర్‌పర్సన్ అధికారులకు తదితరులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గణతంత్ర వేడుకల నిర్వహణకు ఖిల్లా మైదానాన్ని సిద్దం చేయాలని,తాగునీరు,పారిశుద్ద్య,విద్యుత్ లైట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.వివిధ అభివృద్ధి,సంక్షేమ శాఖలు తమ శాఖల ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలను ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లె గంగసాగర్,నాయకులు హైమాద్,సిరికొండ సింగరావ్,వొద్ది రాంమోహన్,దూమల్ల రాజుకుమార్,శానిటరీ ఇన్స్పెక్టర్ బాలె ఎల్లం,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ స్మార్ట్ పెయింట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రావణి



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో బైపాస్‌రోడ్ యందు రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగ్గిల్ల హరీష్,రిలయన్స్ స్మార్ట్ పాయింట్ మేనేజర్ కిషోర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి

## డిగ్రీకళాశాల అభివృద్ధికి పూర్తి సహాకారం ఉంటుంది - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ డిగ్రి కళాశాల అభివృద్ధి తన పూర్తిసహాకరం ఎల్లవేళలా ఉంటుందని ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలని విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెలే య్ శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో డివిజన్ స్థాయి క్రీడాసాంస్కృతిక పోటీల ముగింపు కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ డిగ్రీకళాశాలను మరింత అభివృద్ధి పరిచేవిధంగా తనవంతుగా పూర్తి సహాకారం ఉంటుందన్నారు.



విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలనే సంకల్పంతోనే నియోజకవ్గరంలోని ప్రతి మండలానికి ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలను, మంథనిలో డిగ్రిలో సైన్సు కోర్సులను తీసుకరావటం జరిగిందన్నారు. మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార మూడు నెలల పాటు 700మందికి ఉచిత భోజనంతో పాటు అత్యున్నత స్థాయిలో కోచింగ్ ఇప్పించటం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మల్లెపల్లి సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి, కళాశాల ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్‌హుస్సేన్, కళాశాల అభివృద్ధి మండలి కార్యదర్శి మాదాడి ప్రభాక ర్‌రెడ్డి, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు కొండేల మారుతి, భారత అకడమిక కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మి నారాయణ, అధ్యాపకులు సతీష్, బెజ్జంకి అమర్నాత్, పర్శయ్య, ముకుందాం, సుదర్శన్, రజిత, మానస,పిఇటీలు రవి, సునిత, స్వప్న, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాన్ని దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

-బావుసాయిపేటలో ఘటన

కోనరావుపేట,ప్రభాతవార్త





ఇంటి వద్ద ఉన్న పార్క్ చేసి ఉన్న టాటా ఏస్‌ను అర్థరాత్రి పూట గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. బాధితుని తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన సయ్యద్ ముజిబ్‌కు చెందిన టాటా ఏస్‌ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు తెలిపారు. నిత్యం టాటా ఏస్‌ను నడుపకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఎప్పటిలాగే శుక్రవారం కూడా టాటా ఏస్‌ను నడిపి ఇంటి ముందు పార్క్ చేసి ఉంచామని తెలిపాడు. కాగా ఎవరో తన వాహనాన్ని దగ్ధం చేయడంతో పూర్తిగా కాలిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. వాహనం కాలిపోతున్న సమయంలో వాహనం నుంచి సైరన్‌రావడంతో లేచి చూసేసరికి వాహనం మంటల్లో కాలిపోతుందనీ తెలిపాడు. మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ ఘటన పై ఎస్సై రమాకాంత్‌కు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం అదుకోవాలని బాధితుడు ముజిబ్ కోరారు.

## ఓడేడులో ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కట్ల శ్వేత (21) అనే యువతి ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుంది. ముత్తారం ఎస్ఐ బేతి రాములు, శ్వేత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... శ్వేత గత సంవత్సరం యైటింక్లయిన్‌కాలనీలో డిగ్రీ పూర్తి చేసుకొని ఇంటి వద్దనే ఉంటుంది. ఈ క్రమంలో శనివారం ఉదయం తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లారు. అయితే తాము తిరిగి వచ్చే సరికి ఇంట్లో పని చేయాలని మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన శ్వేత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వ్యవసాయం పనులకు వెళ్లి తిరిగి వచ్చిన శ్వేత తల్లిదండ్రులు దీన్ని గమనించి, ఆమెను కిందకు దింపేసరికి అప్పటికే మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ముత్తారం ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అదుపు తప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

- ఖమ్మంపల్లిలో చోటు చేసుకున్న సంఘటన - తప్పిన ప్రాణహానీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని ఓ ఇంట్లోకి లారీ ఒక్కసారి దూసుకెళ్లింది. ఈ సంఘటన శనివారం రోజు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గ్రామంలోని మానేరు పరివాహకంగా ఉన్న రైతుల పొలాల్లో భారీ వర్షాల కారణంగా ఇసుక మేటలు పెట్టాయి. ఆ ఇసుక మేటను లారీలో తరలిస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఇసుక మేటలను లారీలో లోడ్ చేసుకొని వెళ్తున్న క్రమంలో ఖమ్మంపల్లి గ్రామం వద్ద డ్రైవర్ నిద్రమత్తుల్లోకి జారుకోగా మూలమలుపు వద్ద ఉన్న కొత్తకొండ రాజమ్మ ఇంట్లోకి లారీ దూసుకెళ్లింది. ఈ క్రమంలో రాజమ్మకు చెందిన రేకుల షేడ్‌తోపాటు, ప్రహారీ గోడ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ ప్రాంతంలో, ఆ ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రాణ హానీ తప్పింది. విషయం తెలుసుకున్న ముత్తారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అయితే గత రెండు, మూడు రోజులుగా నిర్విరామంగా డ్రైవర్ ఇసుక మేట లోడ్‌తో వెళ్తున్న క్రమంలో అతనికి సరిగ్గా నిద్ర లేని కారణంగా డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిద్రలోకి జారుకోగా, ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు.


## అక్రమంగా ఏర్పాటు చేసిన దారి తొలగింపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్‌లో శ్రీవేంకటేశ్వర ఆలయానికి సంబంధించిన ఇనాం పట్టాభూమి సర్వే నెంబ్ 1492లో గతంలో ఏర్పాటు చేసిన దారి తొలగించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి విక్రమ్ తెలిపారు. కాగా అట్టి భూమిలో మరల దారి కోసం ముగు ఏర్పాటు చేయగా, ఈ విషయమై దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, జగిత్యాల డివిజన్ ఇన్స్‌పెక్టర్ రవికిషన్ ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 1492లో దారి కొరకు మరల ముగ్గు పోయగా అట్టి ముగ్గును తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఉపాధి హామీ గుంతలో మృతదేహం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్ర శివారులో ఉపాధి హామీ గుంతలో మృతదేహం శనివారం లభ్యమైంది. మృతదేహం చేతులు పైకి కనబడటంతో అటుగా వెళ్తున్న ప్రజలు చూసి పోలీసులకు సమాచారం అంద జేయాగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మల్లాపూర్‌కు చెందిన నూతివెళ్ళి గంగారాం(60)గా గుర్తించారు. నాలుగు రోజుల క్రితం గంగారాం చంపబడి పూడ్చి పెట్టినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతీయ ఉపాధిహామి పథకం కింద మరో రూ.6.90కోట్లు కేటాయించండి

- పంచాయితీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావుకు జడ్పీచైర్మన్ వినతి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం కింద మరో రూ.6.90కోట్లు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర పంచాయితా రాజ్ శాఖ మంత్రి ఎరబెల్లి దయాకర్‌రావును శనివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు కలిసి వినతిపత్రం అందించారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం కింద మంథని నియోజకవర్గానికి రూ.833.80లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఆయన మంత్రి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని బగుళ్లగుళ్ల దేవస్థానానికి రోడ్డు మంజూరు చేయాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇక్కడ రోడ్డు పూర్తి అయితే భక్తులకు దేవస్తానం మరింత అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు.

## ఉపాధ్యాయ వర్గాన్ని కించపర్చటం జడ్పీచైర్మన్‌కు తగదు

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఉపాధ్యాయ వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం జడ్పీ చైర్మన్ పుట్ట మదుకు తగదని యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం మంథని ప్రభుత్వ డి గ్రీ కళాశాలలో విద్యార్థులకు కుల రాజకీయాలు ప్రోత్సహించే విధంగా ఒక వర్గానికి చెందిన ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని తాము ఖండిస్తున్నామని ఆయ అన్నారు. ఉపాధా ్యయ వార్గనికి జడ్పీచైర్మన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బహుజనవాదం పేరుతో కులరాజకీయాలు చేయటం తగదని ఇలాంటి ఆరోపణలు మరోసారి చేస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులు నవీన్‌కు వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మాదిగ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు కేంద్రం పార్లమెంట్‌లో పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు సురభి నవీన్‌కు ఎమ్మార్పీస్ మండల నాయకులు బలవంతుల సురేష్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగారపు వినోద్, మణిదీప్, నితీన్, రమణ, కిశోర్, శివ, రమేష్, రవి, రాజేష్, గణేష్, విక్రమ్, సంజీవ్, సుమన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్

**-- తెలంగాణ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళాలి**

**-- ఈనెల 31న జమ్మికుంటలో నిర్వహించే సభను విజయవంతం చేయాలి**

**-- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశానికే రోల్ మోడల్ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన జమ్మికుంట పట్టణ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు



సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పట్టుకోమ్మలని నాయకులు, కార్యకర్తలు తెలంగాణ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. ఈనెల 31న ఐటి పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతున్న సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**-- లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...**

నియోజకవర్గంలోని జమ్మికుంట మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు 4 లక్షల 56వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మనోహార్ రావు, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవ పనులను పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ కృషి భవన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ వర్క్‌షాప్‌ను సందర్శించారు. త్వరలో ప్రారంభించ నున్న బేస్ వర్క్‌షాప్, షావేల్స్, డ్రిల్ సెక్షన్, మెయిన్ మాగజిన్‌లను సందర్శించి ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనుకున్న సమయానికి అన్ని వసతులతో ఉద్యోగులకు అందు బాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సివిల్ అధికారులు రామక్రిష్ణ, యశ్వంత్ తదితరులున్నారు.

## ఖోఖో పోటీలకు గురుకుల విద్యార్థినీ

కోరుట్ల, ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూర్‌లోని అలయన్స్ విశ్వవిద్యాలయం అతిథ్యం ఇస్తున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వ విద్యాలయాల ఖోఖో క్రీడా పోటీల్లో స్థానిక అల్లమయ్యగుట్ట సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన చందగిరి అనూష డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినీ ఎంపికైంది. కరీంనగర్‌లో శాతవాహన విశ్వవిద్యాలయం గత నెలలో నిర్వహించిన అంతర్‌కళాశాల ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 23, 26వ తేదీల్లో కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూర్ నగరంలో అలయన్స్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో శాతవాహన విశ్వవిద్యాలయం తరుపున పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోలి శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ హరిరాంలావుడ్యలు తెలిపారు.

## శ్రీచైతన్య కళాశాల వీడ్కోలు హంగామా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థుకు ప్రథమ సంవత్సరానికి చెందిన విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక, సినీ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నలువాల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ శ్వేతా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజిబి సాధించడంలో బిఎంఎస్ క్రియాశీల పాత్ర

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



బొగ్గు గని కార్మికులకు జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందంలో మినిమమ్ గ్యారెంటెడ్ బెనిఫిట్ (ఎంజిబి)ని 19శాతం సాధించడంలో బిఎంఎస్ క్రియాశీల పాత్ర పోషించిందని అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1పై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయనతోపాటు కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్, కోశాధికారి పి.వేణుగోపాల్ రావు మాట్లాడారు. 11వ వేతన ఒప్పందం 19శాతం ఎజిబి, కనీస వేతన పెరుగుదల మెరుగైన ఒప్పందంగా నిర్ణయించడం చారిత్రాత్మకమైన పరిణామమని అన్నారు. బిఎంఎస్ జాతీయ నేత, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లోక్మారెడ్డి నిరంతరం అవిశ్రాంతమైన కృషి ఫలితంగా కార్మికులు ఆందోళనలకు సన్నద్ధమైన తరుణంలో వేతన ఒప్పందం కనీస పెరుగుదల 19శాతం సాధించడం కార్మికుల విజయంగా అభివర్ణించారు. బిఎంఎస్ కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గాలిపల్లి తిరుపతి, మామిడి స్వామి, రాజమహేందర్ రెడ్డి, తోట్ల రవి తదితరులున్నారు.

## విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో రాణించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతో పాటూ క్రీడాల్లో రాణించాలని జిల్లా ఇంటర్ ఎడ్యూకేషన్ అధికారి, నోడల్ నారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన డింగరి విక్రమ్‌ను కళాశాల ఆధ్వర్యంలో నగదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు కీలకమని, ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుగు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ సోమ సంతోష్, అధ్యాపకులు శ్రీనివాస్, హబీబ్, నటరాజ్, వంశీకృష్ణ, సాయికృష్ణ, తుమ్మల నాగరాజు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గత సంవత్సరం నుంచి విధులకు హాజరు కాకుండా గైర్హాజరవుతున్న ఇద్దరు ఉద్యోగులకు సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆరోగ్యపరంగా కానీ, కుటుంబ పరమైన ఏదైనా సమస్య ఉంటే వెంటనే నివృత్తి చేసుకొని గైర్హాజరు లేకుండా విధులకు సక్రమంగా హాజరు కాకుండా నాగాలు చేయడం వలన ఉద్యోగులు నష్టపోవడమే కాకుండా, యాజమాన్యానికి కలిగే నష్టాలను వారికి వివరించారు. ప్రైవేట్ ఉద్యోగాలలో ఉన్న పరిస్థితులను సింగరేణిలో ఉన్న పరిస్థితులను వారికి వివరించి, ఉద్యోగుల యొక్క గైర్హాజరు కారణాలు, సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇదే చివరి అవకాశం కల్పిస్తూ నాగాలు లేకుండా ఉద్యోగం చేసుకోవాలని ఏరియా జిఎం ఎ.మనోహర్ సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, వకీలుపల్లి ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ ఉన్నారు.

## ఏసిడి పేరిట వచ్చిన విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:



ఏసిడి పేరిట వచ్చిన విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలని వీణవంక మండల కేంద్రంలో బిజెపి వీణవంక మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి చార్జీల పేరిట చేస్తున్న వసూళ్ళను ఆపివేసి, వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కుప్పగా తయారైందని మండిపడ్డారు. విద్యుత్ డిస్కాంలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు బాకీ పడిందని దీని ద్వారా రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగదారులకు మరింత భారం పడే ప్రమాదం ఉందని వాపోయారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ తగిన మూల్యం తప్పకుండా చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ సమ్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, నాయకులు ఎనగంటి విజయ శ్రీనివాస్, జ్యోతి సురేందర్ రెడ్డి, సంధ్య బాబురావు, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి మోరే స్వామి, ఉప సర్పంచ్‌లు దేవేందర్, విజేందర్ రెడ్డి, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, పెద్ది మల్లారెడ్డి, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురేందర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చేపురి రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు నారాయణ దాస్, గోపినాథ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు ఎల్లయ్య గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు తిరుపతి రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు లింగారెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, ప్రశాంత్, అనిల్, అఖిల్, వెంకట్ స్వామి, రమేష్, మహంకాళి శ్రీనివాస్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

## బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు
## సంక్షేమ పథకాలు అర్హులు వినియోగించుకోవాలి
## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల పట్టణ మాస్టర్‌ప్లాన్‌లో పరిస గ్రామాలను పట్టణంలోని మాస్టర్‌ప్లాన్‌లో అనుసంధానం చేయకుండా రైతుల అభ్యర్థన మేరకు మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్ను రద్దు చేయాలని జగిత్యాల పురపాలక సంఘం ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల జగత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ గ్రామ ప్రజలు,రైతులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలియజేయగా స్పందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,రైతు భీమా,రైతుబంధు,24 గంటల కరెంటు ఇలా దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందని అన్నారు.మిషన్ కాకతీయ,కాళేశ్వరం ప్రాజెక్టు,హరితహారం ద్వారా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు.గతంలో జగిత్యాల నియోజకవర్గంలో 24 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తే నేడు 63వేల ఎకరాల్లో పంట సాగు పెరిగిందని రైతులు గుర్తించాలని అన్నారు.నేడు రాష్ట్రంలో రైతు జీవన విధానంలో మార్పులు ముఖ్యమంత్రి నిర్ణయాలే కారణం అని అన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధికి ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారని రైతులు,ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం అని,తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి ప్రజల పక్షాన ఉంటారని,ప్రజలు కోరని అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు.ప్రతి పక్ష నాయకులు రాజకీయాలు చేస్తున్నారని,వారి వలలో పడవద్దని,మాస్టర్‌ప్లాన్ అమలుకు మున్సిపల్ రద్దు తీర్మానం చేశామని అన్నారు.పదిరోజుల క్రితమే మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేస్తామని,ప్రెస్‌నోట్ విడుదల చేశామని ప్రతిపక్ష నాయకుల వల్లనే గందరగోళం ఏర్పడ్డదని అన్నారు.

## జెజెఎస్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక
### జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



(జెజెఎస్) జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జెజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేష్,స్టేట్ చైర్మన్ షిహాన్ కె.వసంత్‌కుమార్,ముఖ్య సలహాదారు బి.రాజేంధర్‌లు తెలిపారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ప్రేమానంద విద్య సత్సంగ్,ధ్యాన కేంద్రంలో జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా జెజెఎస్ నూతన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్,ఉపాధ్యాక్షుడిగా పల్లె హరీష్,కో ఆర్డినేటర్‌గా పి.శంకర్,ప్రధాన కార్యదర్శి శ్రీపాద నాగేంద్రశర్మ, సహాయ కార్యదర్శులుగా టి.విజయ్,ఉప్పుల సాయికృష్ణ, సలహా దారుగా కె.నరేష్,వి.పవన్ కార్యవర్గ సభ్యులుగా సంజయ్,శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన మర్రిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా జెజెఎస్ విద్యార్థుల ఆత్మహత్యలు, నేరాల నిర్మూలనపై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించి ఆత్మహత్యలు,నేరాల నిర్మూలనకు కృషి చేస్తుందని,అదే విధంగా ఉచిత కౌన్సిలింగ్ గైడ్ లైన్స్ కూడా నిర్వహిస్తుందని అన్నారు.నిస్వార్థంగా దేశానికి సేవచేస్తున్న జెజెఎస్ ఆశయ సాధన కోసం జిల్లాలో తమ వంతుగా కృషి చేస్తామని జెజెఎస్ నూతన అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్,మిగితా కార్యవర్గ సభ్యులు అన్నారు.ఈ ఎంపికకు సహకరించిన జెజెఎస్ రాష్ట్ర కార్యవర్గానికి,సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ప్రతినిధులకు పాలాభిషేకం
### మాస్టర్‌ప్లాన్ మున్సిపల్‌లో ఏకగ్రీవంగా రద్దు చేయాలని తీర్మానం పట్ల అభినందనలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ మాస్టర్‌ప్లాన్‌లో పరిసర గ్రామాలను పట్టణంలోని మాస్టర్‌ప్లాన్‌లో అనుసంధానం చేయకుండా రైతుల అభ్యర్థన మేరకు మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌ను రద్దు చేయాలని జగిత్యాల పురపాలక సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం పట్ల జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ ప్రజలు,రైతులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం జగిత్యాలలో ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ కవితక్క,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో అర్బన్ మండలం జెడ్పిటిసి సంగెపు మహేష్,మోతె గ్రామ ఉపసర్పంచ్ దాసరి వెంకటేష్,వార్డు మెంబెర్మోగుళ్ల గంగమల్లయ్య,అర్బన్ రైతు బంధు సమితి అధ్యక్షులు జంబర్తి శంకర్,అర్బన్ యూత్ అధ్యక్షులు మతులాపురం శేఖర్,జాగృతి జిల్లా ఉపాధ్యాక్షులు తుమ్మ గంగాధర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగెపు ముత్తు,గ్రామ శాఖ అధ్యక్షులు లోకిని చంద్రమౌళి,నాయకులు అరుముల్ల శంకర్,బంద తిరుపతి,రవి,రాజు,అంజి,లింగయ్య,గంగాధర్,రైతులు పాల్గొన్నారు.

## బదిలీలు ప్రమోషన్లు పారదర్శకతతో నిర్వహించాలి:తపస్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ కోరింది.శనివారం ఆ సంఘ నాయకులు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టబోయే బదిలీలు జీరో సర్వీస్‌తో




నిర్వహించాలని 317 జీవో బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని బదిలీ ప్రమోషన్ల ప్రక్రియలో ఎడిట్ ఆప్షన్,నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇవ్వాలని,సీనియారిటీ లిస్ట్‌లు ప్రదర్శించి అభ్యంతరాలు తీసుకొని ఫైనల్ లిస్ట్‌లు ప్రదర్శించి కౌన్సిలింగ్ చేపట్టాలని కోరారు.ఉపాధ్యాయ సంఘాల సూచనలు సలహాలు పాటించాలని కోరారు.కార్యక్రమంలో తపస్ సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినిపెల్లి ప్రసాదరావు,రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాయుడు వోడ్నాల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఓదార్చే మాటల కన్నా-సహాయం చేసే చేతులు మిన్న

*జగిత్యాల,ప్రభాతవార్త :*



సొంత నివాసం లేని నిరుపేద కుటుంబంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర కిరాణం సరుకులు అందించడం కొరకు జగిత్యాల జిల్లాలో ఒక స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పారు.ఈ సేవా కార్యక్రమలో భాగంగా శనివారం రోజున పురాణిపేట్‌కు చెందిన భోగ మెహన్ (24) నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మరణించగా దహన సంస్కారాలకు ఆర్థిక సాయం రూ.5వేలు,12 రోజులకు సరిపడ సామాను శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో అందించారు.ఈ సేవా కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,క్యాషియర్ మానపురి శ్రీనివాస్,అలిశెట్టి ఈశ్వరయ్య,శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులచే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు జగిత్యాలలో గల ముఖ్యమైన చౌరస్తా వద్ద ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని,ర్యాలీని నిర్వహించారు.8,9 తరగతుల విద్యార్థులు రోడ్డుపైన వెళ్తున్న వాహనాదారులకు తగిన సలహాలు సూచనలు పాటించవలసినదని వివరించారు.ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని ఆపి హెల్మెట్ ధరించవలసిందిగా,వేగంగా వెళ్లవద్దని,ట్రాఫిక్ రూల్స్ పాటించవలసిందని వివరించారు.కారులో వెళ్లేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించవలసిందని నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు.దాదాపు మూడు గంటలపాటు శ్రీ చైతన్య విద్యార్థులు ప్రజలలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.సచిన్,కరీంనగర్ ఐపిఎల్ ప్రిన్సిపల్ ఆచార్య,కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు,వంశీకృష్ణ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాకు సంబంధించిన దేవాదాయ శాఖ అభివృద్ధి పనుల నిమిత్తం జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రజాప్రతినిధులు

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలం లక్కారం గ్రామ ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి మరిది వొద్ది కనకయ్య, అలాగే బయ్య రాజక్క మరణించగా, మండల ప్రజాప్రతినిధులు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒద్ది కనకయ్య అంతిమ యాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృత దేహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ శ్రేణుల వాఖ్యలు అర్థరహితం

**-సాక్ష్యాధారాలతో ఋజువు చేయాలి**

**- బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు హర్ష మురళి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వాఖ్యలు అర్థరహితమైనవని అట్టి అర్థరహిత వాఖ్యలను నిరూపించే సత్తా ఉంటే సాక్ష్యాధారాలతో చర్చకు రావాలే తప్ప నోటికి ఏది వస్తే ఆది మాట్లాడితే కాంగ్రెస్ శ్రేణులను తరిమి కొడతామని బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు హర్ష మురళి హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుపై నియోజకవర్గ ప్రజలకు మంచి అభిప్రాయం ఉందని నాలుగు పర్యాయలు ఏ పార్టీలతో పోటీ లేకుండా ప్రజల ప్రేమాభిమానాలతో భారీ మెజార్టీతో గెలిచారాని అట్టి గెలుపును సహించలేని కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేపై నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఏదైనా ఉంటే నిజాయితీగా రుజువు చేయాలన్నారు. అంతే గాని అర్థరహిత అరోపణలు చేస్తే ప్రజలే కాంగ్రెస్ శ్రేణులకు తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి సంజీవ్, బొల్లం రఘు, సో మిడి రఘు, కోరం నవీన్, రాజేంధర్, బర్ల ప్రదీప్, పొట్ట రేవంత్, ప్రశాంత్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థిని



పర్రె స్నేహ కిరణ్‌కు ప్రఖ్యాత విద్యా సంస్థ అయిన అకాస్ బైజుస్‌లో జంతు శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా శనివారం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపిక మెమోంటోను అందజేశారు. ఈ మేరకు కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించిన కళాశాల పూర్వ విద్యార్థిని అప్పట్లో మంచి నడివడికతో కళాశాల టాపర్‌గా నిలిచేదని ఆ విధంగా చదువుపై నైపుణ్యత సాధించి ఇప్పుడు ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి విద్యార్థినిని ఇప్పటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహేంధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి సీనియర్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్థాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు వంగి సాయన్న తల్లి ఇటీవల కాలుకు ఫ్యాక్చర్‌కు గురికాగా బిజెపి రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌లు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు తెలుసుకుని అధైర్యపడవద్దని తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జెఎన్.వెంకట్, మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపిటిసి శ్రీనివాస్, కార్యకర్తలున్నారు.

## తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలి

**- వైఎస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు**

చొప్పదండి ప్రభాతవార్త:



నేటి యువకులుచదువులో రాణించి తల్లిదండ్రుల కన్న కళలను సాకారం చేయాలని చొప్పదండి మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్ అన్నారు. ఈ మేరకు భూపాలపట్నం గ్రామానికి చెందిన మునిగాల అజయ్ కోల్ ఇండియా మైనింగ్ నాగపూర్‌లో టెక్నికల్ ట్రేనిగా ఉద్యోగం సాధించడంతో పలువురు గ్రామస్తులు తల్లిదండ్రుల సమక్షంలో ఆయనను సన్మానించి అభినందించి మాట్లాడారు. పిల్లలు ఎదిగే కొద్ది తల్లిదండ్రులు తమ భారం తగ్గుతుందని బావిస్తారని వారిని అర్థం చేసుకుని ప్రతి యువకుడు ఉద్యోగ సాదనలో సఫలికృతం కావాలని అన్నారు. ఈ సందర్భంగా అజయ్ తల్లిదండ్రులు మునిగాల విజయ లస్మయ్యలను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

## భాష పండితులకు ఇచ్చిన హామీని సిఎం అమలు పరచాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

భాష పండితులకు ఇచ్చిన హామీని సిఎం అమలు పరచాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖలో ఈనెలలో చేపట్టే బదిలీలు, ప్రమోషన్‌లు అందరితో పాటే భాష పండితులకు కూడా కోర్టు తుది తీర్పులకు లోబడి ప్రమోషన్‌లు చేపట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌లు పని చేస్తే భాష పండితులు మాత్రమే 30ఏళ్ళుగా గ్రేడ్2 గానే వెట్టి చాకిరి శ్రమదోపిడికి గురవుతున్నారాన్నారు. భాష పండితుల పోస్టులు భాష పండితులకే ఇవ్వాలని, భాష పండితుల అప్‌గ్రేడ్ అమలుపరచాలని, అందరితో పాటు భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందలు రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు తులసి శ్రీనివాస్, స్వామి, రజని, పద్మావతి, జ్యోతి, శ్రీనివాస్, నర్సయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లోన్ యూనిట్లను పెంచాలని మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో మైనార్టీ లోన్ యూనిట్లను పెంచాలని కోరుతూ మంత్రి ఈశ్వర్‌ను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మైనార్టీలు 35 నుంచి 40శాతం వరకు ఉన్న నేపథ్యంలో మైనార్టీ లోన్ యూనిట్లను పెంచుతూ మంజూరు చేయాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.

## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం కల్వల నారాయణ అధికారులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఆర్జీ 1 పరిధిలోని అన్ని విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు క్యాలెండర్లను అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, అధికారులు బాలసుబ్రహ్మణ్యం, ప్రభాకర్, శ్రీనివాస్, రాజం, శ్రావణ్ కుమార్, రాజేష్, వీరారెడ్డి తదితరులున్నారు.

## మృతులకు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన టెంట్‌హౌజ్ నిర్వహకుడు బోగ నాగభూషణ ్‌కు చెందిన ముగ్గురు కుమారులుండగా ఇద్దరు కుమారులు బోగ సచిన్(35), బోగ శ్రీనివాస్(33) ఈనెల 8న గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందగా టెంట్‌హౌజ్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు జాజాల రాజగోపాల్, గంగుల సత్యం, జగదీశ్వర్, కోటగిరి అరుణ్, సాయి, ఆనంద్, వేణు, విజయ్, తులసిరామ్, మతిన్, ఉపేందర్, ఆనంద్, మధు, దినేష్, అరుణ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కు పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పంపిణి చేశారు. ఈ మేరకు చొప్పదండికి చెందిన సామల బిక్షపతికి 39వేల సిఎమ్ రిలిఫ్ ఫండ్ చెక్కునుగంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామం లో ఎమ్మెల్యే నివాసంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి నిరుపేదలకు అ వ న్ర వ ా న్ ు ం గా ఉపయోగపడుతుందని అన్నారు. చొప్పదండి నియోజక వర్గం సిఎమ్ రిలిఫ్ ఫండ్ పంపిణిలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## క్షతగాత్రుడికి చికిత్స అందించి ప్రాణాపాయం జరగకుండా కాపాడిన మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిద్ధిపేట పట్టణ సమీపంలో రాజీవ్ రహాదారి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రునికి చికిత్స అందించి ప్రాణపాయం జరగకుండా స్వతహాగా వైదు ్యడైన రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాపాడారు. రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ ఢీ కొట్టడంతో రెండు టైర్ల మధ్య పడి తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహన చోదకుడిని అదే దారిలో వెళ్తున్న వారు గమనించి బయటకు లాగారు. అతనికి తీవ్ర గాయాలతో రక్త స్రావం జరుగుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నేపథ్యంలో అదే రోడ్డుపై ప్రయాణిస్తున్న మేయర్ తన వాహనాన్ని ఆపి అతనికి వస్త్రంతో కట్టుకట్టారు. అత్యవసరమైన మందుల కోసం మెడికల్ షాప్‌కు ఒక వ్యక్తిని పంపారు. ఈ లోపు అంబులెన్స్ చేరుకోవడంతో అందులో ఉన్న వైద ్య పరికరాల సహాయంతో అతనికి ప్రాణాపాయం జరగకుండా ఆసుపత్రికి వెళ్లేంత వరకు అంబులెన్స్‌లోనే ఉండి వైద్య చికిత్స అందించి మానవతా హృదయం చాటుకున్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు,యువకులు భారీ సంఖ్యలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ గూటిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ చేసే పలు అభివృద్ధి పనులను సంక్షేమ ఫలాలను చూసి కాంగ్రెస్ పార్టీ నుండి గులాబీ గుడిలోకి చేరారని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిని గులాబి కండువాలను కప్పిసాధారణంగా ఆహ్వానించారు. వీరిలో ముఖ్యులు ఉపసర్పంచ్ మూల కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ మూల శ్యామల-తిరుపతి,బిజెపి మాజీ వార్డు మెంబర్ ఉయ్యాల చంద్రయ్య, కల్వల కిషన్‌రెడ్డి,మూల శ్రీనివాస్,కల్వల రవీందర్‌రెడ్డి,ఉయ్యాల కుమార్,



కల్వల రాజిరెడ్డి,ఉయ్యాల రాజాసాబ్,బొంగోని చిరంజీవి, పంజాల సారయ్య, గొర్రె ఉదయ్ కుమార్, మూల సమ్మయ్య,యువకులు బుర్ర సుమన్‌గౌడ్, మూల రాజు,చీర్ల సంతోష్‌లకు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,రైతు బంధు మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ జూకంటి



శిరీష-అనిల్,మాజీ ఎఎంసీ చైర్మన్ లు కొట్టే సుజాత -రవి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ నాగార్జున్ రావు,మాజీ సర్పంచ్ కొమురయ్య, ఉయ్యాల ఓదెలు, గ్రామశాఖ అధ్యక్షుడు కెక్కర్ల తిరుపతి,గోపు సతీష్, నాని, సదానందం, కుమార్, రమేష్, రాజు,తిరుపతి, బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు తదితరులున్నారు.




## ఘనంగా మాఘమాస్య జాతర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో మాఘమాస్య సందర్భంగా గంగమ్మ తల్లి ,మడెలేశ్వర స్వామి,రామాప్ప రామలింగశ్వర జాతరలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్,టిఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ హాజరయ్యరు.అనంతరం అలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మానేరు తీరంలో గంగమ్మ జాతర,మానేరు ఒడ్డున మడెలేశ్వర స్వామి,బైపస్ రోడ్డులో రామాప్ప రామలింగేశ్వర స్వామి జాతరలలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో బి ఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాండం తొలిచే పురుగు నివారణపై అవగ్రహన

రామగిరి, జనవరి21, ప్రభాతవార్త



మండలంలోని రైతులు యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంటల్లో కాండం తొలిచే పురుగు నివారణపై అవగ్ర హనను శనివారం వ్యవసాయాధికారి భూక్య మోహన్ రైతులకు కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న వరి పంటపొలాల్లో మండల ఏఓ భూక్య మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యాజంగి సీజన్‌లో కొన్నిచోట్ల వరి నారుమడి దశలో, మరి కొన్నిచోట్ల నాటుదశలో మొత్తం పదివేల ఎకరాల వరకు వరిసాగు అయ్యే అవకాశం ఉన్నదన్నారు. అయ్యితే వరిసాగులో కాండం తొలిచే పురుగు ఉధృతత్తంగా ఉన్నదని తెలిపారు. దీంతో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. నివారణలో భాగంగా ఎకరాకు నారుమడిలో 800గ్రాముల లేదా కిలో కార్బోఫ్యురాన్ 3కిలో గుళికలు వేసుకోవాలన్నారు. తదితర వివరాలకు సంబంధిత రైతులు వ్యవసాయాధికారులను సంప్రందించాలన్నారు.

## జెఎన్‌టీయూలో పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీ

రామగిరి, జనవరి21, ప్రభాతవార్త



మండలంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరుగుతున్న పెద్దపల్లి పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీ శనివారం సాగింది. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గత 15రోజులుగా పెద్దపల్లి పోలీస్ ప్రెమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతున్న విషయం విధతమే కాగా శనివారం ఈపోటీ సెమీఫైనల్‌కి చేరడంతో సెమీఫైనల్ పోటీల్లో పాల్గొన్న సుల్తానాబాద్ జట్టుకి గోదావరిఖని సర్కిల్ జట్టుకి జరుగగా సుల్తానాబాద్ జట్టు గెలిచింది. అలాగే పెద్దపల్లి జట్టుకి గోదావరిఖని టూ టౌన్ బ్యాచ్‌కి జరుగగా పెద్దపల్లి జట్టు గెలిచింది. ఈక్రమంలో సుల్తానాబాద్ జటు నుంచి రాజేందర్‌కి, పెద్దపల్లి జట్టు నుంచి స్వామికి మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలువగా ఈఇద్దరికి పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ బహుమతులను అందించారు.ఈకార్యక్రమంలో ఎసిఎలి సారంగపాణి, గిరిప్రసాద్, సిఐలు సతీష్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్, ఎసైలు ఎసై కటికే రవిప్రసాద్, కమాన్‌పూర్ ఎసై మస్తాన్, తదితరులున్నారు.

## మర్కండేయ సప్తహ మహ యజ్ఞం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




పట్టణంలోని శివ భక్త మర్కండేయ దేవాలయంలో సప్తహ మహయజ్ఞం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, ముఖ్య అతిథిలుగా హాజర్యరు.శివ భక్తి మార్కండేయ జయంతి ఉత్స వాలలో భాగంగా పద్మ నగర్ హనుమాన్ దేవాలయంలో సప్తహ మహా యజ్ఞం హాజరయ్యరు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం టిఎస్‌పిటిడిసి చైర్మన్ మాట్లాడుతూ పద్మశాలి అధ్వర్యంలో నిర్వహించే శోభా యత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ నెల 24న మార్కండేమ శోభా యాత్రలొ పాల్గొన్నారు. అనంతరం అన్నదన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మంచె శ్రీనివాస్,గోలి వెంకట రయణ, రాజు, భాస్కర్,,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి ఆడపిల్లలకి ఒక వరం

### -ఇంటింటికి వెళ్ళి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర. .



ఆడపిల్లల పెళ్ళిలు చేయడానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట ఇన కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం లాంటిందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో లబిద్దదారుల ఇంటింటికి వెళ్ళి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. తెలంగాణా వచ్చాకా ఆడబిడ్డలకు ఆపద్భాంధవుడుగా ముక్యమం త్రి ఆదుకుంటున్నాడని అన్నారు. సబ్బండవర్గాల సంక్షేమమే ద్వేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.7మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు 7లక్షల 8వందల 12రూపాయల చెక్కులు అందించారు.ప్రజల ససంక్షేమంకోసం దళితబంధు ,రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నాడని అన్నారు.

**పంతులుగా మారిన ఎమ్మెల్యే**

గంగాధర మండలం గర్శకుర్తిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రార్థన అబెంబ్లీలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చఇంచారు. విద్య యొక్క ప్రావీణ్యతను వివరించారు.పదవ తరగతి గదిలోకి వెళ్ళి పాఠాలు బోధించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లితండ్రుల కళలు సాకారం చేయాలని సూచించారు. ఉపాధథ్యాయులు విద్యార్థులకు బోధన లోటు లేకుండా చూడాలని సూచించారు. గ్రామంలోని రైతు కుటుంబానికి రైతుభీమా చెక్కును అందించారు.

## నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించడంలో విఫలం

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నుండి రైతుల పంటపొలాలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని కాంగ్రెస్‌పార్టి నియోజకవర్గం ఇంచార్జి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో శనివారం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ గండిపడడం వల్ల దానిని మరమత్తులు చేయడంలో స్థానిక శాసనసభ్యులు నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందని అన్నారు.10 రోజుల్లో నీరు అందించకుంటే పంటలు ఎండిపోతాయని అన్నారు.వెంటనే పనులు పూర్తి చేయించి నీరు అందించాలని డిమాండ్ చేశారు.ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని అన్నారు. ఈకారక్రమంలో కాంగ్రేస్‌పాదర్టి నాయకులు రామిడి రాజిరెడ్డి,దుబ్బాసి బుచ్చన్న,రేండ్ల రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు..

## వరిసాగులో తడి పొడి విధానంపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి

### -సిసిఎక్కు సభ్యుడు రమేష్

ప్రభాతవార్త,గంగాధర.



రైతులు పండించే పంట వరిసాగులో తడి పొడి అవలంభించే విధానంపై అవగాహన కలిగి ఉండాలని సిసిఎక్కు మెంబర్ల్ రమేష్,మహేష్ అన్నారు. గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీలో నమోదు చేసుకున్న రైతులకు శనివారం వరి పంట సాగులో తడి పొడి విధానంలో పంటకు నీరు అందించాలని అన్నారు. వరి సాగులో నీటి ఎద్దడి సమస్యని ఎదుర్కొనే లవకాశం ఉంటుందని అన్నారు.తక్కువ నీటితో అదిక ఉత్పాదకత సాధించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు.తక్కువ నీటి వినియోగంతో దిగుబడులు తగ్గకుండా మిథేన్‌వాయువు విడుదలను ఆపడానికి పద్మపానీ,కోర్‌కార్బన్ సహాకారంతో తడిపొడి విధానం అమలు చేస్తున్నారని అన్నారు.తడి పొడి విధానంలో నేల రకం,సరిస్థితి బట్టి 1 నుండి10రోజుల సమయం ఉంటుందని అన్నారు.కార్యక్రమ పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఎఇవో వేదిక,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మాఘ అమావాస్య జాతర

- మళ్లొచ్చే జాతరకు.. మళ్లీ వస్తా రామయ్య..!
- మామిడిపల్లి, నాగారం,ధర్మారంకు పోటెత్తిన భక్తజనం
- మామిడిపల్లికి లక్ష వరకు భక్తుల రాక - భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు
- స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** పాడి,పంటలు, పిల్ల పాపలను చల్లంగా చూస్తే, మాల్లోచ్చే మాఘమాస జాతరకు తిరిగి మళ్లీ వస్తా రామయ్య అంటూ భక్తులు మాఘమాస జాతరలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి యేటా గత యేడాది కోవిడ్ నిబంధనలతో స్వామి వారిని భక్తులు దర్శించుకోగా, ఈ సారి అలాంటి నిబంధనలు లేకపోవడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో నిర్వహించిన అమావాస్య జాతరకు లక్ష వరకు భక్తులు వచ్చారని ఆలాయధికారులు అంచాన వేశారు.మాఘ అమావాస్య సందర్భంగా స్వామి వారిని దర్శనం కోసం భక్తులతో కిటకిటలాడింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైనా మామిడిపల్లి ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గుట్ట పైనా వెలిసిన స్వామి వారిని క్యూలైన్ల ద్వారా వెళ్లి భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో దుకాణాల సముదాయం ఏర్పాటు చేయడంతో భక్తులు బొమ్మలు కొనేందుకు పోటిపడ్డారు. అదేవిధంగా జాతర గ్రౌండ్‌లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రచార రథం ఏర్పాటు చేయడంతో, భక్తులకు ఆకర్షణంగా నిలిచింది.కాగా స్వామి దర్శనం చేసుకున్న భక్తులు చెట్ల కింద సహాంపంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఏఈవో శ్రీనివాస్,సూపరింటెండెంట్ శ్రీరాములు, ఇంచార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్‌లు పర్యవేక్షించారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ కొక్కుల భారత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా జాతరలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తుల భద్రత కోసం చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై రమాకాంత్ చర్యలు తీసుకున్నారు. జాతరకు విచ్చేసే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌తో పాటు, దర్శనంకు వచ్చే భక్తులు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు:** మాఘ అమావాస్య జాతర సందర్భంగా స్వామి వారిని ప్రముఖులు దర్శించుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆగయ్య, సెస్ చైర్మన్ చొక్కాల రామరావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ,వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్,బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి,ఎంపీపీ చంద్రయ్యగౌడ్,వైస్ ఎంపీపీ సుమలత,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాలదేవయ్య,సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు గోపు పర్శరాం, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో రామకృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

**నాగారంలో...**మండలంలోని నాగారం గ్రామంలో శ్రీ కొదండ రామస్వామి వారి మాఘ అమావాస్య జాతర ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ఇతర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తాంజేనయ స్వామితో పాటు స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ బాస లావణ్య,ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్‌లు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామి వారి ప్రతిమ పౌండేషన్ చైర్మన్ దంపతులు వికాస్‌రావు-దీపలు దర్శించుకున్నారు. వారి వెంట బీజేపీ నాయకులు గోపాడి సురేందర్‌రావులు ఉన్నారు.

**ధర్మారంలో..**మండంలోని ధర్మారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాఘ అమావాస్య జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని సర్పంచ్ గున్నాల అరుణ తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఎంపీపీ చంద్రయ్య,నాయకులు గున్నాల లక్ష్మన్,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.





# టాక్సీలపేరుతో ప్రజలను దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

- విద్యుత్ ఎసిడి ఛార్జీలను వెంటనే రద్దు చేయాలి - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ టాక్సీలపేరుతో ప్రజలను దోచుకోవటానికి అన్ని రకాల ఎత్తుగడలు వేస్తుందని ప్రజలను దోచుకునే ప్రభుత్వాలకు బుద్దిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని ఎన్‌పిడిసిఎల్ డివిజనల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎసిడి ఛార్జీలకు నిరసనగా చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటాపోటిగా ప్రజల నెత్తిన ఛార్జీలు మోపే విధంగా చర్యలు చేస్తుందని నిత్యవసర వస్తువులు, గ్యాస్, డీజీల్ ధరలతో పాటు మున్సిపాలిటిలో పన్నుల ఛార్జీలు, ఆర్జీసీ, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ పంపినీ సంస్థల ద్వార ప్రతి సంవత్సరం విద్యుత్ వినియోగ దారులవద్ద ఒకే సంవత్సరంలో ఒక గరిష్టంగా నమోదుఅయిన లోడు ఆధారంగా చార్జీలను వినియోగ దారులపైన మోపటాని ౣ కాంగ్రెస్ పారీ ట తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈవిషయంపైన టిఎస్ఈఆర్‌సి బహిరంగ విచారణలో కాంగ్రెస్ పార్టీ ఈవిధానంపైన అభ్యంతరం తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనితో పేద మద్య తరగతి వినియోగదారులు అద్దెకు ఉంటున్నవారు చేతివృత్తులవారు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా పెంచిన అదనపు ఎసిడి చార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరింకుండా ఎసిడి ఛార్జీల పేరుతో వినియోగదారులను ఆర్థికంగా దెబ్బతీయటం సమంజసం కాదన్నారు. వినియోగదారునికి వచ్చిన బిల్లులకన్నా మూడురెట్టు ఎక్కువ ఛార్జీలను తీసుకునే కార్యక్రమాన్ని చట్టబద్దంగా చేపట్టారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నింటిపైన ఛార్జీలు పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తుండగా మరో పక్క తామేమి తక్కువ కాదన్నట్లుగా మంథని మున్సిపాలిటి పాలకవర్గం ప్రజల నెత్తిన టాక్సీలపేరుతో పన్నులు విధించారని ఆయన అన్నారు. పన్నుల పెరుగుదల శాస్త్రీయ బద్దంగా ఉండాలి కాని ఇష్టారాజ ్యంగ ఉండకూడదన్నారు. మంథని మున్సిపల్‌లో అధిక ఛార్జీలపైన మంథని



పట్టణ కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనిలో సిఎస్ఆర్ నిధులు రూ.2.50లక్షలు మంజూరు చేయటం జరిగిందని వీటితో వెంటనే కాలనిలో విద్యుత్ పోల్స్, వైర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కమాన్‌పూర్, గొల్లపల్లి, రొంపికుంట, పేరపల్లి గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్తపోల్స్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆయన ఏడిఇ హేమచందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ ఇంఛార్జీ శశిభూషణ్‌కాచే, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్లు పెంద్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎస్సీసెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకులు ఆజీంఖాన్, ఒడ్నాల శ్రీనివాస్,జంజర్ల శేఖర్, సోషల్‌మిడియా జిల్లా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, మద్దెల రాజయ్య, తోట చంద్రయ్య, దొడ్డ రామూర్తి, మూల సరోజన, మార్పాక నిహారిక,భండారి ప్రసాద్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- మెట్‌పల్లి ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న నిర్వహించే లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిప్ కోర్టులో ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్ మాట్లాడుతూ సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మెయింటనెన్స్, వరకట్నం, గృహ హింస చెక్‌బౌన్స్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాంబాబు, ఆనంద్, వెంకటస్వామి, శేఖర్; వెంకట్ నర్సయ్య, శంకర్‌టెడ్డి, ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఫారెస్ట్ అధికారులకు క్రీడా పోటీలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో కాళేశ్వరం జోన్ ఫారెస్ట్ అధికారులకు కాళేశ్వరం జోన్ ఫారెస్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ఎస్ సిసిఎఫ్ కాళేశ్వరం జోన్ సిపి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో డిఎఫ్ఓ ఐఎఫ్ఎస్ భూపాలపల్లి బి.లావణ్య, ములుగు కిష్టా గౌడ్,డిఎఫ్ఓ పెద్దపల్లి సిహెచ్.శివయ్య, చెన్నూర్ రమేష్, ఎఫ్‌డిఓ మంచిర్యాల వినయ్ కుమార్, భూపాలపల్లి విజయ్ కుమార్, మహదేవ్‌పూర్ వజ్రారెడ్డి, భూపాలపల్లి క్రిష్ణ ప్రసాద్, ములుగు జోగేంధర్, ఎఫ్ఆర్ఓ పెద్దపల్లి సిహెచ్.నాగయ్య, మంథని వి.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులకు రకాల క్రీడా పోటీలను చేపట్టారు.

## మంత్రిని కలిసిన బాపురెడ్డి



**కథలాపూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకిరణ్‌రెడ్డిని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న శ్రీపోతులూరి వీరబ్రహే ్మంద్రస్వామి ఆలయ నిర్మాణ కోసం నిధులు మంజూరీ చేయాలని మంత్రిని కోరినట్లు బాపురెడ్డి తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, గాంధారి నాగేందర్, వెగ్యారపు ఆంజనేయులు, రాధారపు భాస్కర్ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సతీమణి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఎల్ఎం కొప్పుల సర్వీస్ ఆర్గనైజేషన్ ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎంఎల్ కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా 1185 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ముత్యాల కరుణ శ్రీ, జడ్పిటిసి పుస్కురి పద్మజ, పిఎసిఎస్ చైర్మన్ బలరాం రెడ్డి, నోముల వెంకటేష్ రెడ్డి, కటికెన పల్లి సర్పంచ్ కారుపాక రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కనకలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులున్నారు.



# వసంత పంచమి వేడుకలకు ముస్తాబౌతున్న జ్ఞాన సరస్వతి ఆలయం

- సామూహిక అక్షరాబ్యాసానికి ప్రత్యేక ఏర్పాట్లు
- సేవలను అందించనున్న జ్ఞాన సరస్వతి సేవాదళ్

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో అత్యంత ప్రశస్థి కలిగిన దేవాలయంగా పేరుపొందిన జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను అంగరంగ నిర్వహించేందుకు ఆలయం అన్ని హంగులతో ముస్తాబౌతుంది. ఈ మేరకు ఆలయ కమిటి ఆద్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. చొప్పదండి పట్టణంలో జ్ఞాన సరస్వతి ఆలయాన్ని 9 డిసెంబర్ 2022 రోఉన అశేష భక్త జనము మద్య ఆలయ ప్రతిష్టను నిర్వహించారు. వసంత పంచమి అనగానే అమ్మవారిని దర్శనం చేసుకుని అక్షరాబ్యాసానికి భక్తులు ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా సామూహిక అక్షరాబ్యాసానికి ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. చొప్పదండి పట్టణంలో వెలసిన జ్ఞాన సరస్వతి ఆలయానికి అత్యంత విశిష్టత చారిత్రత్మక చరిత్ర ఉందని చెప్పక తప్పదు. గతంలో విగ్రహ ప్రతిష్టాపన స్థలంలో జ్యోతి రూపంలో జ్ఞాన సరస్వతి దర్శనమిచ్చిన అనావాళ్లు ఉన్నాయి. ఈ జ్యోతి 11 గంటల పాటు అదే స్థలంలో దర్శనమిచ్చిందని సిసి పుటేజిల ఆదారంగా తెలిసింది. జ్ఞాన






సరస్వతి ఆలయంతో పాటు ఉప ఆలయాలుగా లక్ష్మీదేవి, లలితదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి, మానసదేవి, నవగ్రహ మండపాలను ఏర్పాటు చేశారు. సువిశాలమైన ప్రదేశంలో శక్తి కలిగిన స్థలములో ఈ అలయాన్ని అమ్మవారి ఆజ్ఞతో నిర్మించడంతో ఈ ఆలయాన్ని దర్శించుకున్నవారికి కొంగు బంగారుమౌతుందని పలువురు భక్తులు అమ్మవారిని కొనియాడుతున్నారు. గతంలో ఈ అలయాన్ని దర్శించుకున్న భక్తులకు ఎందరికో వారు కొరుకున్న కోరికలు నెరవేరినాయని పలువురు భక్తులు చెపుతున్నారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్బంగా సేవలను అందించేందుకు జ్ఞాన సరస్వతి సేవాదళ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఆలయంలో వారు స్వచ్ఛందంగా సేవా చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులౌవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, మంచిర్యాల తదితర జిల్లాలలో ఈ జ్ఞాన సరస్వతి ఆలయం ప్రధానంగా నిలిచే అవకాశం ఉంది. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని జ్ఞాన సరస్వతి ఆలయం చొప్పదండి ప్రజలు ఆహ్వానిస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకూమర్‌లు తెలిపారు.

# ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఆర్మడ్ రిజర్వ్ పోలీసు, హోంగారు సిబ్బందికి శనివారం వీక్లి పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై గౌరవ వందనం స్వీకరించి, అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్స్మ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సార్లు విధి నిర్వహణలో సంతృప్తి, లేదా అసంతృప్తి ఉండటం అనేది పని తీరును ప్రభావితం చేస్తుందని, ఇలాంటి సందర్భాల్లో, పోలీసు సిబ్బంది మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల తరుచూ తీవ్ర ఒత్తిడికి లోనవుతారని అన్నారు. మొబిలైజేషన్‌లో భాగంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావుచే కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు, వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఆరోగ్యంతో ప్రశాంతమైన మనస్తత్వంతో విధులు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోవడం ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే ఇప్పుడు వచ్చిన వ్యాధులు, భవిష్యత్‌లో రాబోయే వాధులను అరికట్టవచ్చని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి రామగుండం సుందర్ రావు, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజా, శ్రావణి, అమీదా బేగం, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై విచారణ జరపాలి

- ఆనర్హులకు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం
- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ, కూచ్‌రాజ్‌పల్లి వద్ద నిర్మాణం అయిన డబుల్‌బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అనర్హులకు ఇండ్లు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టుతామని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం ఆయన ఆర్డీవో వీరబ్రహ్మాచారితో ఆర్డీవో కార్యాలయంలో డబుల్‌బెడ్‌ఇండ్ల పంపిణీ విషయంపైన చర్చించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాదుతూ మంథని పట్టణంలోని పోచమ్మవాడలో నిర్మాణం అయిన ఇండ్లు కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇండ్లకు లబ్దిదారుల ఎంపికలో అనర్హులను ఎంపిక చేసినట్లు తమదృష్టికి వచ్చిందని దీని విషయంలో జిల్లా కలెక్టర్



జొక్యం చేసుకుని అసలైన లబ్దిదారులను ఎంపిక చేయాలని తాము పలుమార్లు విజ్ఞప్తి లేఖల ద్వార కోరామన్నారు. నేటికి ఈ విషయంపైన స్పందించలేదన్నారు. పోచమ్మవాడ డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో అనేక అవకతవకలు జరిగాయని వీటిలో అనర్హులను తొలగించి అర్హులైన వారికి కేటాయించాలని ఆయన కోరారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల జాబితాపైన విచారణ జరిపి అర్హులైన వారి జాబితాను పారదర్శకంగా ఎంపికచేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ గ్రామాల ఆర్‌అండ్‌ఆర్ సమస్యలను తొందరగా పరిష్కారం చేయాలని ఆయన ఆర్డీవోను కోరారు. అదేవిధంగా సింగరేణి భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని అర్హులైన వారందరికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని వర్తింప చేయాలని ఆయన కోరారు. మంథని పట్టణంలో బిసి కమ్యూనిటీ హాల్‌కోసం ఎమ్మెల్యే నిదులనుండి రూ.5లక్షలు కేటాయించటం జరిగిందని దీని నిర్మాణం కోసం వెంటనే స్థలాన్ని గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ ఇంఛార్జీ శశిభూషణ్‌కాచే, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్లు పెంద్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎస్సీసెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, సీనియర్ నాయకులు ఆజీంఖాన్, ఒడ్నాల శ్రీనివాస్,జంజర్ల శేఖర్, సోషల్‌మిడియా జిల్లా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, మద్దెల రాజయ్య, తోట చంద్రయ్య, దొడ్డ రామూర్తి, మూల సరోజన, మార్వాక నిహారిక,భండారి ప్రసాద్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిభవన్ ప్రజల అడ్డా

- బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**రామడుగు ప్రభాతవార్త :** ప్రగతిభవన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు కెరాఫ్ అడ్రస్‌గా మారిందని అది ప్రజల అడ్డా అని బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గోపాల్‌రావుపేట గుండి లక్ష్మిపూర్ శ్రీరాములపల్లి రామడుగు గ్రామాల్లో రెండో విడత బహుజన రాజ్యాధికార యాత్రలో పాల్గొని పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రగతి భవన్ లోఇతర రాష్ట్రాల నాయకులతో బిఆర్ఎస్ పార్టీ సమావేశాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. శ్రీరాములపల్లి గ్రామంలో వరద కాలువ గాయత్రి పంప్‌హౌస్ నిర్మాణాల పేరుతో పేద రైతులను అడ్డా కూలీలుగా మార్చిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఇప్పటికైనా బేషరత్‌గా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితబందు పథకం మల్టి లెవల్ మార్కెటింగ్ స్కీంను తలపిస్తుందని లబ్దిదారుల కంటే ఎక్కువ మొత్తంలో ఎమ్మెల్యేలే కమిషన్లు దండుకుంటున్నారని అంతేకాకుండా ఎస్సీ కార్పోరేషన్‌లో ఏ ఒక్క లబ్దిదారుడికి ఇప్పటి వరకు కూడా రుణాన్ని మంజూరు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎందరో నిరుద్యోగులు గల్ఫ్ బాట పట్టి అక్కడి చాలీచాలని జీతాలతో ఎన్నో ఆగచాట్లు పడుతున్నారని స్వగ్రామాల్లో వ్యవసాయం చెద్దామంటే ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో భూములనుదోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ బాదితుల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేయడంలో విఫలమయ్యారని మండి పడ్డారు. గతంలోగల్ఫ్ లో ఇబ్బందులు పడుతున్న కార్మికుల కష్టాలను నేరుగా అక్కడికివెళ్లి చూశామని బహుజన రాజ్యం అధికారంలోకి వస్తే గల్ఫ్ బాదితుల కోసం 5000 కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఈ సందర్బంగా హామీ ఇచ్చారు. బహుజన రాజ్యాధికారం సాధించాలంటే అన్ని కులాలు మతాలు ఒక్కటిగా ఏకమైనప్పుడే కాన్షీరాం అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధికారం సాద్యమవుతుందన్నారు. పోలీస్ ట్రైనింగ్‌లో ఉన్న లాంగ్‌జంప్ హై జంప్ షాట్ పుట్ తదితర వాటిల నిబంధనలు సడలించాలని ఇందుకు పోలీస్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు బిఎస్పీ పార్టీ సంఘీభావం తెలుపుతుందన్నారు. కాగా చొప్పదండి బరిలో మీరు ఉంటారా? అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా చిరునవ్వుతో నీలి కండువా అభ్యర్థి మాత్రం తప్పకుండా బరిలో ఉంటారని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 50 మందిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి విశ్వం అంకనీ బాను జిల్లా మహిళ అద్యక్షురాలు లక్ష్మి , గల్ఫ్ ప్రవాసి నాయకురాలు భుత్కూరి కాంతా, మండల కన్వీనర్ కల్లెపెల్లి తిరుపతి, విజయ్‌కుమార్, రాజేందర్, నలువాల శేఖర్, శంకరాచారి, ఆంజనేయులు,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వార్త పత్రిక ముందుండాలి

- క్యాలెండర్ ఆవిష్కరణలో ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్

**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వార్త పత్రిక ముందుండాలని ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్ అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో వార్త జాతీయ దినపత్రిక 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను తహశీల్దార్ కె.వరంధన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రిక సమాజంలో నేటికి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ముందుందని కొనియాడారు. అదేవిధంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారం వార్త సీనియర్ పాత్రికేయులు అక్కల నారాయణ, డిప్యూటీ తహశీల్దార్ పూదరి కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, ధరణి ఆపరేటర్ రవి తదితరులున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రుద్రంగి, ప్రభాతవార్త : రుద్రంగి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో శనివారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ గంగం స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక కృషితో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కేసిరెడ్డి నర్సారెడ్డి, టెంపుల్ చైర్మన్ కొమిరె శంకర్, కోఆప్షన్ జమీలా బేగం, ఏఎంసి డైరెక్టర్ బాబా, వార్డు మెంబర్ చెప్యాల గణేష్, తలారి నర్సయ్య, సోషల్ మీడియా కన్వీనర్ తర్రె గంగారెడ్డి, యూత్ విభాగం కోడిగంటి శ్యామ్, దాసరి గంగరాజం, బొడ్డు మల్లయ్య, రాగుట్ల నరేష్, అంబటి రాములు, పాల నర్సయ్య, దయ్యాల నారాయణ, లావుడ్య మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మాఘ అమావాస్య జాతరలో పాల్గొన్న ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త :



మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని దుబ్బ రాజరాజేశ్వరస్వామి మరియు, కొడుముంజ ఆర్అండ్ ఆర్ కాలనీలో రామప్పస్వామివారలను వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మనోహర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏష తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, సర్పంచులు సుమన్, కట్కం మల్లేశం, చంద్రయ్య, కదిరె రాజు, పర్శరాం, సురేష్, సాయి వైభవ్, అరుణాద్రిగౌడ్, లక్ష్మీరాజంగౌడ్, ప్రశాంత్, ఆదిత్య, నరేష్‌పటేల్, సంజీవ్, సజిత్‌రెడ్డి, నాగేందర్, శేఖర్, కొండయ్య, అంజి, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాముల జాతర

### - భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మాఘమావాస్యను పురస్కరించుకొని స్వామివారి జాతరను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో విశిష్ట దైవమైన శ్రీసీతారామచంద్రస్వామి వారికి అభిషేకం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాల కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే జాతర కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. జడ్పిటిసి నాగం కుమార్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శరాములు దంపతులు, ఎంపీటీసీ మ్యాకల గణేష్, నాయకులు నాగం గణేష్, గొంటి మనోజ్, గద్దరాశి దేవయ్య, గద్దం రమేష్, గణేష్, గొల్లపెల్లి వంశీ, రమేష్, రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు దర్శించుకున్నారు.



## కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా పనిచేసేందుకు ప్రతీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు.

## మల్రిగడ్డ సమీపంలో కారు బోల్తా..పలువురికి గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్రిగడ్డ-మూడపల్లి గ్రామాల వద్ద టిఎస్02ఎఫ ఎఫ్3480 అనే కారు శనివారం అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కథలాపూర్ మండలానికి చెందిన ఐదుగురు వ్యక్తులు హైదరాబాదు నుండి ఇంటికి తిరిగి వస్తుండగా మల్రిగడ్డ సమీపంలో కారు టైరు ఊడిపోవడంతో అదుపుతప్పి కారు పత్తి చేనులోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ సంఘటనలో మహిళతో పాటు మరికొందరికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా పోలోజు రమేష్ ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల కేంద్రంలో రామాలయంలో శనివారం సంఘం మండల అధ్యక్షులు నాగవెల్లి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఓదెల గ్రామ విశ్వ బ్రహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా గ్రామ అధ్యక్షునిగా పోలోజు రమేష్, ఉపాధ్యక్షునిగా నూతి ప్రతాప్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మణపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగుల మల్యాల లక్ష్మణాచారి లను సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... సంఘం నాకు ఇంత బాధ్యత అప్పజెప్పినందుకు సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని, అన్ని రంగాలలో ముందుండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నూతి శంకర్, నాగవెల్లి శ్రీమన్నారాయణ, నూతి మల్లయ్య, నూతి సత్యనారాయణ, నూతి కృష్ణ, బ్రహ్మణపల్లి రమేష్, నాగుల మల్యాల లక్ష్మిరాజ్యం, నాగవెల్లి మహేందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో న్యాయవాదులకు ఇండోర్ గేమ్స్



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయవాదులకు క్యారం, చెస్, షటిల్ పోటీలను సీనియర్ న్యాయమూర్తి సత్తు రవీందర్, జూనియర్ న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్‌లు శనివారం ప్రారంభించారు. ఈ క్యాక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల సుధాకర్, ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరి అనిల్, పిట్టల మనోహర్, గుండ రవి, కందుల క్రాంతి, పిల్లి మధు, తిరుపతి, పర్లపెల్లి అంజయ్య, గొంటి శంకర్, నాగుల సంపత్, నేదూరి అభిలాష్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, భానుకృష్ణ, మహేష్, కిరణ్, ప్రభాకర్, శశిధర్, అన్నపూర్ణ, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజు నిర్వహించిన లంబాడా హక్కుల పోరాట సమితి ఆద ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రతీ గ్రామంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర నాయకుడు జాదవ్ కృష్ణనాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జరిపే సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలని, వేడుకల నిర్వహణకు నిధులు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా రాథోడ్ రోహిదాస్ నాయక్, బహుజన ముక్తి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాష్లే దూదరావు నాయక్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముని దర్శించుకున్న జడ్పీటీసీ



చందుర్తి, ప్రభాతవార్త : మాఘమావాస్య జాతరను పురస్కరించుకొని చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. అలాగే మామిడిపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసిని అర్చకులు సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఆర్మడ్ రిజర్వ్ పోలీసు, హోంగారు సిబ్బందికి శనివారం వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై గౌరవ వందనం స్వీకరించి, అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సార్లు విధి నిర్వహణలో సంతృప్తి, లేదా అసంతృప్తి ఉండటం అనేది పని తీరును



ప్రభావితం చేస్తుందని, ఇలాంటి సందర్భాల్లో, పోలీసు సిబ్బంది మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల తరుచూ తీవ్ర ఒత్తిడికి లోనవుతారని అన్నారు. మొబిలైజేషన్‌లో భాగంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావుచే కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు, వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఆరోగ్యంతో ప్రశాంత మైన మనస్తత్వంతో విధులు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు ఎ.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసు కోవడం ఈ నాలుగు సూత్రాలు పాటిస్తే ఇప్పుడు వచ్చిన వ్యాధులు, భవిష్యత్‌లో రాబోయే వాధులను అరికట్టవచ్చని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి రామగుండం సుందర్ రావు, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజా, శ్రావణి, అమీదా బేగం, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.అర్జున్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త.





ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఎం.అర్జున్ తెలిపారు. శనివారం స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఎం.అర్జున్ పాల్గొని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వారి హక్కులపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారం సులువుగా ఎలా పొందాలనే విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినులు తాము భవిష్యత్‌లో ఏమి కావాలి, ఎలా ఉండాలి అనేది నిర్ణయించుకొని లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, సమయాన్ని అనవసర పనులకు వృథా చేయరాదని, ఫోన్‌లో ఛాటింగ్, మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తమ సమాచారం తెలియని వారికి షేర్ చేయవద్దని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ సెల్‌ఫోన్‌లో టోల్ ఫ్రీ నెంబర్‌లను కలిగి ఉండి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశానికి హాజరైన అడ్వకేట్‌లు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, మహిళా ఎస్ఐ మౌనిక, అడ్వకేట్ హనుమాన్ సింగ్, డివిఎస్ మూర్తి, కోర్టు సిబ్బంది, విద్యార్థినులు తదితరులున్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**- పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షులు గూట్ల రవీందర్**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 24న పద్మశాలీ ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించ నున్నట్లు సంఘం అధ్యక్షులు గూట్ల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వేముల రాంమ్మూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఐలి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక సత్తన్న తదితరులు హాజరవుతారని తెలిపారు. పద్మశాలీ కుల బాంధవులందరూ జయంతి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం దీక్షా స్వీకారోత్సవం ద్వారా నూతన స్కౌట్స్ అండ్ గౌడ్స్ యూనిట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా శిక్షణ పొందిన పలువురు స్కౌట్స్ అండ్ విద్యార్థులకు జిల్లా సెక్రటరీ జ్యోతి, హెచ్‌డబ్ల్యూబి కె.వెంకటయ్య, ఉపాధ్యక్షులు సొమారపు లావణ్య, స్కౌట్స్ కమీషనర్ జొన్నల రవీందర్, ఆర్గనైజింగ్ కమీషనర్ సుందరి తదితరులు బ్యాడ్జీలు, టోపీలు పెట్టి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఇ.సింగమ రాజు, సివి జీవన్ రాజులు స్కౌట్స్ అండ్ గౌడ్స్ అనేది ఒక ఉద్యమం లాంటిదని, దీన్ని ఇలాగే దేశ వ్యాప్తంగా విస్తరించాలని కోరారు. స్కౌట్స్ అండ్ గౌడ్స్‌ని బాల భటులు అంటారని, దీని వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెం శ్రీనివాస్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశ భక్తి, సామాజిక సేవ పట్ల ఆసక్తి, మానసిక, శారీరక, భౌతిక పరిపక్వత కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, పాఠశాల యూనిట్ లీడర్ దాడి స్రవంతి, ప్రిన్సిపాల్ విజయ, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**ది సోసైటి ఆఫ్‌గాడ్ ఇన్ క్రైస్ట్ ఫౌండర్ బిషప్ డెవిడ్ అధ్వర్యంలో**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో యెషువా మెస్సియా సంఘం అధ్వర్యంలో ది సోసైటి ఆఫ్‌గాడ్ ఇన్ క్రైస్ట్ వ్యవస్థాపకులు బిషప్ డేవిడ్ అధ్వర్యంలో నిరే పేదలకు ఉలెన్ చెద్దర్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ముద్దం అంజమ్మ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం మాట్లాడుతూ ఉన్నదాంట్లో పేదలకు సహాయం చేయటం గొప్ప విషయమని బిషెప్ డెవిడ్‌ను అభినంధించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వేల్ఫేర్ అధ్యక్షులు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, పాస్టర్ నరేష్, నాయకులు మోదుంపల్లి రాజు, అంజిబాబు, శ్రీనివాస్, చీరంజీవి పాల్గొన్నారు.




## అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఆవునూరి శ్రీనివాస్ క్యాన్సర్‌తో మరణించగా, ఆయన భార్య స్వప్న, కుమారునికి భద్రత ఎక్స్‌గ్రేషియా నుంచి 7,92,440 రూపాయల చెక్‌ను డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడ్మిన్ డిసిపి అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతోపాటు వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎఓ నాగమణి, రామగుండం కమీషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సూపరింటెండెంట్ నాగేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరామ్ తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**- కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కారదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో నిర్వహించిన రెండు రోజుల క్యాంప్‌లో జిల్లాల పరిధిలో 53శాతం పైగా కళ్లద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సిఎస్ తెలిపారు.జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజుల్లో 9800 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి, 1817 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందించామని అన్నారు. జిల్లాలో ఉన్న 2 బఫర్ బృందాలను వినియోగిస్తూ ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసు, కోరు సిబ్బందికి ప్రత్యేకంగా క్యాంపులు నియోజక వర్గం వారిగా నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ప్రారంభించిన బిజెపి నేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్‌లో శనివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, ప్రతీ ఒక్కరూ క్రీడలలో స్నేహభావంతో మెలిగి ప్రతిభను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు కర్ర రవీందర్, ప్రసన్న, క్రిష్ణ , బండారు సంతోష్, మొండయ్య, సమ్మయ్య, అన్వర్ ఖాన్ తదితరులున్నారు.

# సీసీటీవీల పనితీరును పరిశీలించిన కలెక్టర్



**అదిలాబాద్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సీసీటీవీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి కలిసి సందర్శించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ యొక్క ప్రత్యేకతలను, పోలీసులు అవలంభిస్తున్న తీరును జిల్లా కలెక్టర్‌కు ఎస్పీ వివరించారు. పట్టణంలో ప్రత్యేకంగా ఈ చలాన్స్‌కు ఏర్పాటు చేసిన 20 సీసీటీవీ కెమెరాలను, వాటి పనితీరు, ఈచలాన్ వేయు పద్ధతిని, ముఖ్యంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ సెల్‌ఫోన్ డ్రైవింగ్ లాంటి వాటిని సీసీటీవీ కెమెరాలను ఉపయోగించి చలాన్స్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 265 సీసీటీవీ కెమెరాలు పట్టణంలో 180 సీసీ టీవీ కెమెరాలు పని చేస్తున్నాయని, జిల్లాకు చెందిన సీసీటీవీ కెమె రాలను హైదరాబాద్ క మాండ్ కంట్రోల్‌కు అను సంధానం చేయడం జరి గిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ సీసీటీవీ కెమెరాల పని తీరును, వాటిని పరిశీలించే తీరును తెలుసు కొని జిల్లా పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ డాక్టర్ శ్రీజ, ట్రాఫిక్ సీఐ కొంక మల్లేష్, కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును జయప్రదం చేయండి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వయసు అర్హత గల ప్రతి ఒక్కరికి శిబిరాలలో పరీక్షలు నిర్వహించి మం దులు, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణి చేయాలని, ఈ శిబిరాలను పరీక్షలు నిర్వ హించి మందులు అవస రమైన వారికి కంటి అద్దాలు పంపిణి చేయా లని, ఈ శిబిరాలను ప్రజల ఒదరూ చేసుకునే విధంగా చర్యలు చేప ట్టాలని తెలిపారు. అనం తరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లా డుతూ జిల్లా లో కంటి వెలుగు నిర్వ హణ కొరకు 26 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల కోసం శిబిరాలకు వచ్చే వారికి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలకు వచ్చే వారి వివరాలను నమోదు చేసి డాటా ఎంట్రి చేయుటకు చర్యలు తీ సుకుంటు న్నామని, కంటి పరీక్షలు చేయించుకున్న అవస రమైన వారికి రీడింగ్ గ్లాసులు అందించడం జరుగు తుందని తెలి పారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై అప్ర మత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో అవస రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఉప వైద్యాధికారులు సుధాకర్ నాయక్, సీతారాం, సునిల్‌రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** జిల్లాలోని మైనార్టీ గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి షేక్ మహమూద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మూడు మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కోసం 80 చొప్పున మొత్తం 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని కళాశాలల్లో హెచ్ఈసీలో 40, సీఈసిలో 40 చొప్పున మూడు కళాశాలల్లో 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం హెల్ప్‌లైన్ 040-23437909 నెంబర్‌ను లేదా సంబంధిత గురుకులాలోలన సంప్రదించాలని పేర్కొన్నారు. మైనార్టీ గురుకులాల్లో ఖాలీగా ఉన్న 6,7,8 తరగతుల్లో ప్రవేశాల కోసం లక్కి డ్రా నిర్వహించడం జరుగుతుందని దీనికి మైనార్టీ వర్గాలు ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

# 24న జిల్లా పరిషత్ సర్వ సభ్యసమావేశం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :** కుమ్రం భీం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నట్లు జడ్పి సీఈఓ రత్నమాల ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని స్థానిక ఒడపల్లి గార్డెన్స్‌లో నిర్వహించే సర్వసభ్యస సమావేశానికి గౌరవ సభ్యులు అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

# 25న వాలీబాల్ కిట్లు పంపిణీ

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ కిట్లు పంపిణీ కార్యక్రమం ఈనెల 25వ తేదీన మండల కేంద్రంలో కాంగ్ నే ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమనే వెంకట్‌రావు తెలిపారు. ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్న వారు తమ టీంతో సహా ఉదయం 11గంటల వరకు కాంగ్ నే ఫంక్షన్ హాల్‌కి రావాల్సిందిగా వారు అన్నారు. ఈకార్యక్రమంలో ఉత్తమ్, ఫీరాజ్, సోన్‌కాంబ్లే, ఉత్తమ్, ముఖడే, జహీర్, భగవాన్ గైక్వాడ్, మిలింద్, భవరాజ్, సోన్ కాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

# కందగట్ల పాఠశాలలో స్వపరిపాలన

**ఆత్మకూర్‌ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందగట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. 5గురు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేశాదారణతోట విదులు నిర్వర్తించారు. శృతి, శరణ్య, స్పందన, రమ్య, స్రవంతిలు అది కారులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయురాలు

**నేరడిగొండ, ప్రభాతవార్త:** మండలంలోని కుమారి గ్రామంలోని పాఠశాలలో తెలుగు బోధించే ఉపాధ్యాయురాలు శివశీల టీఎల్ఎమ్ మేళాలో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మండలంలోని పీఆర్టీయూ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్, రాజుకుమార్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# లక్ష్మీ నారాయణ దేవాలయాన్ని దర్శించుకున్న బీజేపీ యువ మోర్చా

**జైనథ్, ప్రభాతవార్త:**



లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయాన్ని బీజేపీ యువమోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల అనంతకృష్ణ దర్శించుకున్నారు. అనంతరం ఈయన ఆలయ పూర్వపరాలు అడిగి తెలుసుకున్నారు. పంతులు దీరజారాచి అర్చన పూజ కార్యక్రమం చేశారు. వీరికి లంక శ్రీను , జైనథ్ ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు.వీరి వెంట లంక శ్రీను, ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, నాయకులు పుంద్రు అశోక్‌రెడ్డి, జాబు రాజు, అనిల్, పూదరి శ్రీకాంత్, పుష్కమల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు ర్యాలీ

**జైనథ్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు ర్యాలీని అసిస్టెంట్ కమాండెంట్ సిశాంత్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జైనథ్ పోలీసు స్టేషన్ నుంచి లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వరకు, మసీదు వరకు అక్కడి నుంచి మోడల్ స్కూల్ వరకు 60 మంది ఇన్ఫోర్స్‌మెంట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ సిశాంత్ శేఖర్, జైనథ్ సీఐ కోల నరేష్‌కుమార్, ఎస్సై పెర్సిస్ బిట్ల, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, దేవాదాయ శాఖ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జావిద్ పాల్గొన్నారు. ఉదయం 10గంటల 30 నిమిషాలకు కవాతును ప్రారంభించిన యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఏ విధంగా ఉంటుందో వివరించడం జరిగింది. అనంతరం శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కామాండెంట్ సిశాంత్ శేఖర్‌ను సీఐ కోలా నరేష్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు.

# కుభీర్‌లో బీజేపీ మహాధర్నా

**- పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి**
**- బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కుభీర్ మండల కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద డబుల్‌బెడ్‌రూమ్ దరఖాస్తుదారులు, సొంతిళ్లులేని నిరుపేద ప్రజలతో శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ కలిసి మహాధర్నా, సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బోస్లే మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలతో కూడిన పరిపాలనను చూసి రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. మోసపూరిత ప్రకటనలతో రెండుసార్లు గద్దెనెక్కి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఒక్కొక్కరి నెత్తిమీద లక్షల కొద్ది అప్పులుపెట్టి కూర్చున్నాడని వాపోయారు. ఎన్నికల సమయంలో డబుల్ బెడ్‌రూమ్‌ల విషయం గురించి చిలుకపలుకులు పలికినట్టు మాటలు మాత్రం కోటలు దాటాయని, కానీ చేతలు మాత్రం శూన్యం అన్నారు. కేసీఆర్ ప్రజలకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వకుండా



మొహం చాటేస్తున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ఎన్నికల ముందు అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, జాగ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తానని 2018 ఎన్నికలలో హామీ నిచ్చారన్నారు. ముఖ్య మంత్రి పదవి చేపట్టి 8 సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలను గాలికి వదిలి ఇప్పుడేమో జాగ ఉన్నవారికి 3 లక్షలు ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారని ఎద్దేవచేశారు. అరకొరగా కట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పుడే శిథిలావస్థకు చేరినాయని, అర్హులందరికీ ఎందుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేడు ఇదే పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించలేని చేతకాని దద్దమ్మ అని ఎద్దేవ చేశారు. ఇంత వరకు సొంత జాగ ఉన్న ఏ ఒక్కరికి కూడా రూ.5 లక్షలు ఇప్పించలేని ఫేయిల్యూర్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని అభి వర్ణించారు. వచ్చే ఎన్ని కల్లో నియోజకవర్గ ప్రజ లు, రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఓటు అనే ఆయుధంతో గట్టిగా బుద్ది చెప్పి పేద ప్రజల పక్షపాతి అయిన బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సొంతింటి కళ నెరవేరుస్తామని అన్నారు. సొంతజాగ ఉన్న పేదలకు 5 లక్షల రూపాయలు అందజేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భైంసా మండల తహసిల్దార్ వచ్చి మీ సమస్యలన్నింటిని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో ధర్నాను విరమింపచేశారు.



# నిర్మల్ వార్త

## ఏసీడీ చార్జీల వసూళ్లను నిలిపివేయాలి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



విద్యుత్ బిల్లులలో ఏసీడీ చార్జీల వసూళ్లను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.రాజేష్, నాయకులు దుర్గం లింగన్నలు కోరారు. శనివారం మధ్యాహ్నం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపైన పెను భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యుత్ బిల్లులో వస్తున్న ఏసీడీ చార్జీల వసూలును నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలోవిద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెల్చిచెప్పారు.

## క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్థాయి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*




క్రీడలు మానసిక ఒత్తిళ్లను తగ్గిస్తాయని బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవానన్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో 26వ ఆల్ ఇండియా ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. జోన్ పరిధిలోని నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జిల్లాల ఫారెస్ట్ అధికారులు స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీరోజు ఉద్యోగులు తీవ్ర ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని, క్రీడల్లో పాల్గొంటే ఉపశమనం, ఉల్లాసం కలుగుతుందన్నారు. వచ్చే మార్చి నెలలో హర్యాన రాష్ట్రంలో జాతీయస్థాయిలో ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ ఉంటుందని, బాసర జోన్ ఉద్యోగులు జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. ఇందులో నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల డిఎఫ్ఎలు సునీల్, హీరేమత్, వికాస్ మీనా, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సందర్శించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* కంటి వెలుగు శిబిరాలను ప్రతీరోజు సందర్శించి అక్కడున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శనివారం ఆమె హైదరాబాద్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత మహంతి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జనవరి 19,20వ తేదిల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్యశాఖ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయ వంతంగా నిర్వ హించేందుకు పక డ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్లను, సంబంధిత శాఖ అధికారులను అభినందించారు. ప్రతీ సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగు తాయని, శని, ఆది వారాలు క్యాంపులు ఉండవని సీఎస్ తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9.15 లోపు కంటి వెలుగు



క్యాంపుల సమాచారం అప్‌డేట్ చేయాలని, జిల్లా కలెక్టర్‌లు సదరు బృందాల ఫీడ్‌బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు రోజుల్లో 11 జిల్లాల పరిధిలో 53 శాతంకు పైగా కళ్లద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సీఎస్ తెలిపారు. రాబోయే 15 రోజుల్లో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటుచేయాలని, దినికోసం షెడ్యూల్ తయారుచేసుకోవాలన్నారు. కళ్లద్దాల స్టాక్‌ను ప్రతీరోజు జిల్లా కలెక్టర్‌లు పర్యవేక్షించాలని అన్నారు. స్టాక్ వివరాల వారీగా ముందుగా సమాచారం అందిస్తే సరఫరా చేస్తామని అనానరు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, డాక్టర్ శ్రీనివాస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగానిర్వహించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* ఈనెల 25న 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి స్రవంతి అన్నారు. జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 25న ఓటరు దినోత్సవం సందర్భంగా సంబంధిత బీఎల్‌వోలు మండలాల వారీగా రంగోలి, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని, ప్రతీ జిల్లాల్లో ఎన్నికల కమీషన్‌చే జారీ చేయబడిన పాటను మైకల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో సుభాష్ చందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కవితలకు ఆహ్వానం

*ముథోల్, ప్రభాతవార్త :* తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగుపై కవితలు ఆహ్వానిస్తున్నట్లు శ్రీ హంసవాహిని సాహిత్య కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు జాదవ్ పుండలీక్ రావు పాటిల్, పీసర శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల కవులు సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంశంపై ఈ నెల 23వ తేదిలోపు రెండు చిమ్నీలు పంపాలని వారు కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9908376796, 9959032917 లో సంప్రదించాలని కోరారు.

## ఏఈవోలకు అవగాహన సదస్సు

*ముథోల్, ప్రభాతవార్త :* ముథోల్‌లోని రైతు వేదికలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఏరువాక కేంద్రం ముథోల్ శాస్త్రవేత్త డా.జి.కార్తీక్ సాంకేతిక ప్రసార సాధనాలపై ఏఈవోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సమాచార విస్తరణ కొరకు ఐసిటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏఈవోలు పాల్గొన్నారు.



## జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:

జిల్లాలో ఈ నెల 26న తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను గనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి జిల్లా శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా జరిగేలా ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేడుకలలో ప్రభుత్వ శాఖల సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలు, సాధించిన విజయాలతో ప్రజలకు తెలిసే విధంగా స్టాళ్ళను ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మౌళిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి అత్యున్నత సేవలు అందిస్తున్న వారితో పాటు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిన ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ వాఖల పురోగతిని తెలియజేస్తూ ప్రగతి నివేదిక సిద్ధం చేయాలని శాఖల వాదీగా శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. దేశభక్తిని తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్.డి.ఓ వేణు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

కలెక్టరేట్, ప్రభాతవార్త:



కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన శిరాలను సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఎటువంటి కంటి సమస్య లేకుండా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. 18సం॥ల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికి శిబిరాలలో పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలని, ఈ శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, పరీక్ష చేసిన వారి వివరాలను ట్యాబ్-1, ట్యాబ్-2లలో నమోదు చేయాలని తెలిపారు. రోజు వారిగా శిబిరాలలో మందులు, కంటి అద్దాల నిల్వ వివరాలను జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌లో తెలియజేయాలని, శిబిరాల నిర్వహణలో సమయపాలన పాటించాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ కొరకు 40 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల కోసం శిబిరాలకు వచ్చే ప్రజలకు త్రాగునీరు, షామియానా, కుర్చీలు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలకు వచ్చే వారి వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్, సంబంధిత శాఖల సమన్వయంతో శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, వైద్యాధికారి డా॥ ఫయాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువులో రాణించాలని మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య పేర్కొన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాలులో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో సేవ ముఖ్యమని మండల విద్యాధికారి రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు, కాకుండా విద్యార్థులలో ప్రతిభ కనపరచడానికి సేవలు చేస్తున్న సత్యసాయి సేవ సమితి సభ్యులను అభినందించారు. ఈ పోటీలలో లక్షెట్టిపేట దండేపల్లి, జన్నారం మండలంలోని ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి గుడ్‌షెఫర్డ్, పాఠశాల విద్యార్థులు రెండవ బహుమతి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతి జన్నారం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ కలమడుగు పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతాయ్య, వైస్ చైర్మన్ పాడేటి శ్రీనివాస్ గౌడ్, లక్షెట్టిపేట సీఐ కరిముల్లా ఖాన్, లక్షెట్టిపేట, దండేపల్లి విద్యాధికారి రవీందర్, సత్య సాయి సేవ సమితి రాష్ట్ర బాధ్యులు పాపిరెడ్డి, కన్వీనర్ చెట్ల రమేష్, జిల్లా బాధ్యులు గంప రవీందర్, సేవసమితి సభ్యులు ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

నస్పూర్, ప్రభాతవార్త:



విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు తెలిపారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మెరకు పరీక్ష పై చర్చకార్యక్రమంలో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలో పలు సూచనలు చేశారు. పరీక్షలు దగ్గరకు వస్తున్న సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పట్టుదలలతో చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రమణ, బిజెపి నాయకులు తుల అంజనేయులు, ఈర్ల సదానందం, కుచాడి సతీష్, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నస్పూర్, ప్రభాతవార్త:




ఆదివారం నాడు రామగుండం, న్టీపీసీలోని లక్ష్మీనరసింహా గార్డెన్‌లో జరగనున్న నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనానికి నేతకాని కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేతకాని సమన్వయ కమిటీ ప్రోగ్రాం కన్వీనర్, ఆర్కే నేత, చైర్మన్ దుర్గం రాజేష్, దుర్గం గోపాల్ కోరారు. శనివారం నాడు నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మానవాళికి నాగరికత నేర్పిన నేతకానిలు నేడు ఉనికిని కోల్పోయే దశలో ఉన్నారని, ఆర్థిక రాజకీయ, విద్య, ఉద్యోగం, సామాజిక రంగాల్లో రాణించేందుకు పోరాడాల్సిన సమయం వచ్చిందని, విద్యావంతులు, మేధావులు, యువకులు, పార్టీలకు, సంఘాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేష్ నేత, బెల్లంపల్లి శాసనసభ్యుడు దుర్గం చిన్నయ్య, స్థానిక రామగుండం శాసన సభ్యుడు కోరుకంటి చందర్, విశిష్ట అతిథులు పాల్గొంటారని తెలిపారు. హైదరాబాద్ వేదికగా నేతకాని కుల హక్కుల కోసం త్వరలో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలాలి నర్సయ్య, గోళ్ళ రాములు, దుర్గం స్వామి, దుర్గం ప్రభుదాస్, దూట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-1గనిపై స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:

సీఎంఆర్ 2017 ప్రకారం పని ప్రదేశంలో ఉద్యోగులు, కార్మికులు



వ్యక్తిగత బాధ్యతలపై భద్రత గురించి తెలియజేయడానికి శనివారం నాడు అవగాహన పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం సేఫ్టీ బిపిఎ రీజియన్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఆర్కె-1ఏ గని రెండు సార్లు ఫైవ్ స్టార్ సాధించిన గనిగా కొనియాడారు. అలాగే సేఫ్టీలో ఎప్పుడు ముందు ఉంటుందని అలాగే ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఓదెలు మాట్లాడుతూ అందరూ ఉద్యోగుల వ్యక్తిగత బాధ్యతలపై భద్రత అవగాహన పాటించాలని తెలియజేశారు. ఆక్సిడెంట్స్ 98 శాతం మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని అలా జరగకుండా అందరూ భద్రతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శ్రీధర్ రావు, గని సేఫ్టీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## 25నుండి సదరం శిబిరాల నిర్వహణ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:

జిల్లాలో ఈ నెల 25వ తేదీన నుండి సదరం శిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు ధృవీకరణ పత్రము పొందుటకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకోని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో సంప్రదించాలని, గతంలో పొందిన సదరం సర్టిఫికెట్ పరిమిత కాలము పూర్తి అయిన వారు పున:రుద్ధరణ కొరకు, నూతన సర్టిఫికెట్ పొందుటకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మూగ, చెవుడు వారికి ఈ నెల 25, ఫిబ్రవరి 27 తేదీలలో, శారీరక వికలాంగులకు(ఆర్థో) ఈ నెల 31, ఫిబ్రవరి 8వ తేదీలలో శిబిరాలు ఉంటాయని, రోజుకు 50 మంది చొప్పున పరీక్షించడం జరుగుతుందని, కంటి చూపు సమస్య గల వారికి ఈ నెల 27, ఫిబ్రవరి 24తేదీలలో శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఏడిసి చార్జీల మోతపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**-- ఏసిడి చార్జీలను రద్దు చేయకపోతే కేసీఆర్ మూల్యం చెల్లించుకోక తప్పదు**
**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



విద్యుత్ వినియోగదారులపై మోపిన ఏసిడి చార్జీలు తగ్గించకపోతే సిఎం కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన కరెంటు (ఏసిడి) అడిషన్ కన్స్యూమర్ డిపాజిట్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి శ్రేణులు జమ్మికుంటలో రాస్తారోకో చేసి, అనంతరం విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా ఉన్నదని, రైతాంగానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వకపోగా, ప్రజల మీద భారం పడే విధంగా గతంలో మీటర్ కేటగిరీ చార్జీ వసూలు చేశారని, అధికారంగా విద్యుత్ చార్జీలు పెంచారని మండిపడ్డారు. సంవత్సరం గడవక ముందే మళ్ళీ ఏసిడి చార్జీల పేరిట ప్రజలపై పెనుభారం మోపడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి చార్జీల పేరిట చేస్తున్న వసూళ్ళను ఆపివేసి, వాటిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి సంపత్ రావు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కళ్ళెం సత్యనారాయణ రెడ్డి, కోరె రవీందర్, పల్లపు రవి, అరెల్లి శ్రీనివాస్, దొంతుల రాజ్‌కుమార్, అప్పు మధు యాదవ్, మోతే స్వామి, స్వరూప, రాజు, తిరుపతి రెడ్డి, ఠాగూర్ రాకేష్, సమ్మయ్య, రాజు, శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, కైలాస కోటి గణేష్, శ్రీపాల్ రవి కుమార్, నిరూప రాణి, రంజాన్, సునీల్, రవి, శ్రీనివాస్, పరుశురాం, ప్రశాంత్, శ్రీనివాస్, వెంకటస్వామి, అనిల్, రజియా, రామస్వామి, రాజేందర్, పవన్, రాజు, గోపి, శివ, తిరుపతి, అన్నపూర్ణ, విజయ్, సంజీవ రెడ్డి, సదయ్య, తిరుపతి రెడ్డి, కుమార్, రాజేష్, కిరణ్, మహేందర్, సుధాకర్, ప్రవీణ్, స్వరూప, విజయ్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఒక లక్ష ప్రమాద భీమా చెక్కు పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన సిరిసెట్టి సంతోష్ కుటుంబసభ్యులకు 1 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు. సిరిసెట్టి సంతోష్ ఒక ప్రమాదంలో మరణించారు. మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గత ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని భార్య అయిన సిరిసెట్టి కోమల కు లక్షల రూపాయల చెక్కును జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి, బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బండి రాజేశ్వరి మాట్లాడుతూ.... ఖాతాదారులకు కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ.... వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 3400 తో రుణాలను అందిస్తున్నారని, జమ్మికుంట పరిసర గ్రామాలలో 21 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించు కోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో, జిరాక్స్‌ను బ్యాంక్ యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపా రస్తులకు వ్యాపార వృద్ధికై రుణాలను అందిస్తున్నామని వినియోగ దారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నిత్యం వాస్తవాలను ప్రచురిస్తున్న పత్రిక " వార్త దిన పత్రిక "

**-- ఎస్ఐ మహేందర్ యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త:



నిత్యం నిజాలను, వాస్తవాలను ప్రచురిస్తున్న పత్రిక " వార్త దిన పత్రిక " అని ఎస్ఐ మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం వార్త దినపత్రిక 2023 క్యాలెండర్ ను ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో వార్త దినపత్రిక విలేఖరి చెరుకు శంకరయ్య ఆధ్వర్యంలో వార్త జాతీయ దిన పత్రిక 2023 క్యాలెండర్‌ను ఎస్ఐ మహేందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... వాస్తవికతకు నిదర్శనంగా వార్త పత్రిక ఉంటున్నారు. సైద్ధాంతిక విలువలతో ముందుకు వెళ్తుందని, శ్రామికులు, సామాన్యుల పక్షాన నిలిచిన వార్త పత్రిక వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం కృషి చేస్తున్న వార్త పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసిడి బిల్లుల వసూళ్ళను రద్దు చేయాలి

**-- బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



గృహ వినియోగదారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న ఏసిడి బిల్లులను రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. ముందస్తు వినియోగం దరావత్తు పేరిట వసూళ్ళను రద్దు చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నుస్తులాపూర్ సబ్ స్టేషన్ వద్ద శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... ఇష్టమొచ్చిన రీతిలో చార్జీలను పెంచుతూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఏసిడి పేరుతో రెట్టింపు చార్జీలను వసూలు చేస్తూ ప్రజలపై అదనపు భారం మోపుతుందని అన్నారు. అవగాహన లేని వారితో విద్యుత్ బిల్లులను నమోదు చేస్తున్నారని దీంతో కూడా వినియోగదారులపై అనవసరమైన భారం పడుతుందని అన్నారు. బిల్లుల వసూళ్ళను రద్దు చేయాలని కోరుతూ నుస్తులాపూర్ ఏఈకి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. సబ్ స్టేషన్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని తెలుసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్ఎండి ఎఎస్ఐ నజీమోద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబిసి మోర్చాజిల్లా అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరాచారి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, మహేష్, రాజు, సంపత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏసిడి చార్జీల వసూళ్లపై బిజెపి నిరసన

మల్యాల, ప్రభాత వార్త:

అధిక విద్యుత్ చార్జీలతో పాటు ఏసిడిల పేరుతో పేద ప్రజల పై భారం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిరసన శనివారం బిజెపి నాయకులు కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిరసన నిర్వహించారు. ఏసిడి చార్జీల పేరుతో అధిక భారం మోపుతున్నారని, 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెబుతూనే మరోవైపు డొమెస్టిక్ వినియోగదారులపై ఏసిడిల పేరుతో చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. అనంతరం మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మెన్ లావణ్యకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపాల్ చైర్మెన్ అన్నం లావణ్యను చిన్ననాటి స్నేహితురాళ్ల శనివారం హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో ఆత్మీయంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. చిన్ననాటి రోజుల్లో చేసిన అల్లర్లను, మధుర జ్ఞాపకాలను, బాధలను, ఆనందాలను పంచుకొని ఆనందంగా గడిపి, ఒకరికీ ఒకరు తోడుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మంజుల, హరిత, మీనా, వందన, స్వాతి, అరుణశ్రీ, శారద, లత, వాణి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా నాలుగేళ్ల పాలనలో సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:

మండలంలోని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ పంచాయతీ పాలక వర్గం విజయవంతంగా నాలుగేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను శాలువాలు కప్పి సన్మానించారు. వివరాల్లోకి వెళ్తే... నాగేపల్లి గ్రామ సర్పంచ్‌గా ఓదెలు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా గ్రామాభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనతోపాటు పాలక వర్గంను బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

## బిఎస్‌పి జిల్లా నేతకు మందకొమురమ్మ కాలనీవాసుల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



మంద కొమురమ్మ కాలనీ వాసుల న్యాయమైన పోరా టానికి అండగా నిల వాలని కోరుతూ బిఎస్‌పి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఇరికిల్ల రాజ నర్స య్యకు కాలనీవాసులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యంతో, ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలే, ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాసపల్లి రవి కుమార్, కాలనీవాసులు రెంటాల రాధా, ఆవునూరి గౌరీ, కొండ్ర అరుణ, సరోజన, అంజలి, అర్చన, నర్సమ్మ, సుగుణ, దేవమ్మ, పద్మ, సుజాత, సారమ్మ, శనిగరపు పాల్, మారుమూళ్ల కుమార్, క్రిష్ణ, మాతంగికుమార్, కరుణాకర్, ఈర్ల రవి తదితరులున్నారు.

# ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




మొదటి పేజీ తరువాయి...

శనివారం స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఎం.అర్జున్ పాల్గొని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వారి హక్కులపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారం సులువుగా ఎలా పొందాలనే విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినులు తాము భవిష్యత్‌లో ఏమి కావాలి, ఎలా ఉండాలి అనేది నిర్ణయించుకొని లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, సమయాన్ని అనవసర పనులకు వృథా చేయరాదని, ఫోన్‌లో ఛాటింగ్, మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తమ సమాచారం తెలియని వారికి షేర్ చేయవద్దని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ సెల్‌ఫోన్‌లో టోల్ ఫ్రీ నెంబర్‌లను కలిగి ఉండి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమావేశానికి హాజరైన అడ్వకేట్‌లు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, మహిళా ఎస్ఐ మౌనిక, అడ్వకేట్ హనుమాన్ సింగ్, డివిఎస్ మూర్తి, కోర్టు సిబ్బంది, విద్యార్థినులు తదితరులున్నారు.

# కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**- కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కారదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో నిర్వహించిన రెండు రోజుల క్యాంప్‌లో జిల్లాల పరిధిలో 53శాతం పైగా కళ్లద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సిఎస్ తెలిపారు. జిల్లాల్లో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజుల్లో 9800 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి, 1817 మందికి రీడింగ్ కళ్లద్దాలు అందించామని అన్నారు. జిల్లాలో ఉన్న 2 బఫర్ బృందాలను వినియోగిస్తూ ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసు, కోరు సిబ్బందికి ప్రత్యేకంగా క్యాంపులు నియోజక వర్గం వారిగా నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మచ్చుపేట బహుగుళ్ల దేవస్థానానికి

# రోడ్డు మంజూరు చేయాలి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం మచ్చుపేట పరిధిలో గల బహుగుళ్ల దేవస్థానానికి వెళ్లేందుకు రోడ్డు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బహుగుళ్ల దేవస్థానానికి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలపై అధికారులతో జిఎం సమావేశం



మొదటి పేజీ తరువాయి...

ఈ సమావేశంలో అఫీషియేటింగ్ జిఎం బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ రాధాకృష్ణ తదితరులున్నారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ డైరెక్టర్



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి తుమ్మల కల్పనా రెడ్డి రచించిన కట్ల పూల దడి పుస్తకావిష్కరణలో పాల్గొన్న తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు శనివారం కలిశారు. ఆయన వెంట నాయకులు సిరిసిల్ల వనిల్, మున్నూరు కాపు యువత అధ్యక్షులు ఆకుల వివేక్ పటేల్ ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంను పర్యవేక్షించిన

# జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలోని ఫకీర్ కొండపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్, కంటి వెలుగు ఆఫీసర్ డా.ఎ.శ్రీనివాస్‌లు కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని శనివారం పర్యవేక్షించారు. కంటి వైద్య శిబిరంలో పరీక్షలు జరిపిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డా.శ్రీధర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని 18సం.ల వయస్సు పైబడిన వారు ఆయా గ్రామాల్లో నిర్వహించి కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు జరిపిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేస్తామని, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్ లక్ష్మీదేవయ్యలు డా.శ్రీధర్, డా.ఎ.శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేందర్, హెల్త్ డైరెక్టర్ వెంకటేశం, ఎఎన్ఎంలు సలీం, సుప్రియ, రాజేశ్వరి, ఆశాలు, పంచాయితీ సెక్రటరి, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

**- ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని మెట్‌పల్లి ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్ తెలిపారు. పట్టణంలో న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌ను ఇంచార్జి న్యాయమూర్తి వినిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు క్రీడలు నిర్వహించడం మంచి పరిణామమని తెలిపారు. కాగా మెట్‌పల్లి న్యాయవాదుల టీం విజయం సాధించినట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, సభ్యులు రాంబాబు, తెడ్డు ఆనంద్, ఉజ్జల శ్రీనివాస్, శంకర్, మహేష్, వెంకట నర్సయ్య, రాజమహ్మద్, వడ్డెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వార్త సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, ప్రముఖ వైద్యుడు డా.కల్వకుంట్ల సంజయ్ వార్త విలేకరుల సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వార్త పత్రికలు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాత వార్త ఆర్‌సి.ఇంచార్జి బూరం సంజీవ్, జర్నలిస్టులు రాసమల్ల చంద్రశేఖర్, లోక రమణారెడ్డి, పాంపట్టి అనిల్, ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు రాణవేని సత్యనారాయణ, సత్యనారాయణ, కౌన్సిలర్లు కిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

